


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 12 సంచిక : 334 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం మంగళవారం 4 ఆగస్టు 2026 వెల : 1/-రూ ॥

VOLUME :12 ISSUE :334 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM TUE 4 AUGUST 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## నిమ్స్‌లో 1000 రోబోటిక్ సర్జరీలు.. దేశంలోనే కొత్త రికార్డ్!

- మూడేళ్ల లోపే ఈ మైలురాయిని అందుకున్న ఆసుపత్రి
- ప్రభుత్వ ఆసుపత్రుల్లో దేశంలోనే ఇదొక కొత్త బెంచ్‌మార్క్
- 90 శాతం సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్‌ఎఫ్ కింద ఉచితంగా నిర్వహణ
- నిమ్స్ బృందాన్ని అభినందించిన సీఎం రేవంత్ రెడ్డి, ఆరోగ్య మంత్రి దామోదర



**పెన్ పవర్ డెస్క్:**హైదరాబాద్‌లోని నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్) వైద్య రంగంలో అరుదైన మైలురాయిని అధిగమించింది. మూడేళ్ల కంటే తక్కువ వ్యవధిలోనే 1000 రోబోటిక్ శస్త్రచికిత్సలను విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలంగాణ ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. దేశంలోని ప్రభుత్వ ఆరోగ్య సంస్థల్లో ఇదొక నూతన రికార్డు అని, సామాన్యులకు సైతం అత్యాధునిక రోబోటిక్ వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని ప్రభుత్వం పేర్కొంది. ఈ అద్భుత ఘనత సాధించిన నిమ్స్ డైరెక్టర్, యూరాలజీ అండ్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ డాక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు యూరాలజీ,

- మిగతా 2లో



“మిస్టర్ డ్రామారావు”

## అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

- పెద్ది సుదర్శన్ రెడ్డి మరణంతో బీఆర్‌ఎస్ రాజకీయం చేస్తోందని ఆరోపణ
- పదేళ్లలో మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించారని విమర్శ
- అధికార లాంఛనాలతో గౌరవించింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని వెల్లడి
- వచ్చే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ప్రజలు గుణపాఠం చెబుతారని వ్యాఖ్య

**పెన్ పవర్ డెస్క్:**తెలంగాణ మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దివంగత ఉద్యమ నేత

- మిగతా 2లో

## మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసులో తీర్పు.. నిర్దోషిగా బ్రిజ్ భూషణ్



- మహిళా రెజ్లర్ల లైంగిక వేధింపుల కేసులో బ్రిజ్ భూషణ్‌కు ఊరట
- ఆయన్ను నిర్దోషిగా ప్రకటించిన ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు
- సహ నిందితుడు వినోద్ తోమర్‌కు కూడా క్లీన్ చిట్
- గౌరవప్రదంగా నిర్దోషిగా తేల్చిందన్న బ్రిజ్ భూషణ్

- మిగతా 2లో

## కర్ణాటక కేబినెట్ విస్తరణ: చివరి నిమిషంలో మార్పులతో కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాలలు

- కర్ణాటక కేబినెట్ విస్తరణతో కాంగ్రెస్‌లో తీవ్ర అసమ్మతి
- చివరి నిమిషంలో జాబితా నుంచి మంకాల్ వైద్య పేరు తొలగింపు
- సీనియర్ లింగాయత్ నేత ఎస్.ఎస్. మల్లికార్జున్‌కు చోటు
- పదవులు దక్కని ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని హెచ్చరిక
- ఎమ్మెల్యే తన్వీర్ సేఠ్ మద్దతుదారుడి ఆత్మహత్యాయత్నం

- మిగతా 2లో



## బీజేపీకి భారీ షాక్.. బంకీపూర్ కోట బద్దలు కొట్టిన ప్రశాంత్ కిశోర్

- 19,324 ఓట్ల ఆధిక్యంతో బీజేపీ అభ్యర్థిపై గెలుపు
- మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న స్థానం కైవసం
- ఎన్నికల బరిలో తొలి విజయాన్ని అందుకున్న జన సురాజ్ పార్టీ

**పెన్ పవర్ డెస్క్:**ప్రముఖ రాజకీయ వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ (పీకే) ప్రత్యక్ష రాజకీయాల్లో సంచలన విజయాన్ని నమోదు చేశారు. బీహార్‌లోని బంకీపూర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన

- మిగతా 2లో





## టీటీడీ ఆసుపత్రుల్లో మందుల కొనుగోళ్లలో భారీ అవినీతి

లోకేశ్‌పై భూమన కరుణాకర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

- ఏపీలో అవినీతి తీవ్ర స్థాయికి చేరిందన్న భూమన
- టీటీడీని కూడా వదలకుండా పీడిస్తున్నారని ఆరోపణ
- ఎల్1 టెండర్ల పేరుతో అక్రమాలకు తెరలేపారన్న భూమన

**పెన్ పవర్ డెస్క్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అవినీతి తీవ్ర స్థాయికి చేరుకుందని వైసీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మండిపడ్డారు. ఈ అవినీతిలో మంత్రి నారా లోకేశ్ పాత్ర స్పష్టంగా ఉందని ఆరోపించారు. తిరుపతిలోని ప్రసిద్ధ స్విమ్స్, బర్డ్స్ ఆసుపత్రుల్లో ప్రాణరక్షక మందులు, వైద్య పరికరాల కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అక్రమాలు జరుగుతున్నాయని విమర్శించారు.పవిత్రమైన ధార్మిక సంస్థ అయిన టీటీడీని కూడా వదిలిపెట్టకుండా ఇష్టమొచ్చినట్లు పట్టి పీడిస్తున్నారని ధ్వజమెత్తారు. శస్త్ర చికిత్సలకు అవసరమైన పరికరాల నుంచి పెద్ద పెద్ద యంత్రాల టెండర్ల వరకు తీవ్రస్థాయిలో గోల్‌మాల్ జరుగుతోందని విమర్శించారు. ఎల్1 టెండర్ల పేరుతో అక్రమాలకు తెరలేపారని, కంపెనీలతో ముందే లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకుని, తక్కువ ధరకు లభించే పరికరాలను టీటీడీకి ఎక్కువ ధరకు అమ్ముతూ సొమ్ము

- మిగతా 2లో

## రవాణా శాఖలో అనవసర నిబంధనలు

# తొలగించండి

- తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు
- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై సమీక్ష
- రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించి, సేవలు సులభతరం చేయాలని సూచన
- పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- వివిధ శాఖల పనితీరుపై ఆర్టీజీఎస్‌లో ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ



**పెన్ పవర్ డెస్క్:**రవాణా శాఖలో అనవసర నిబంధనలను తక్షణమే తొలగించాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో ఉపయోగించి ప్రజలకు సులభతరమైన, అవినీతి రహిత సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్‌లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం కీలక సూచనలు చేశారు. రవాణా శాఖలో సంస్కరణలకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 24 గంటల్లో డీమ్డ్ రిజిస్ట్రేషన్ విధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు, ఫారం-5బీ వంటి పరీక్షల తొలగింపు ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా చూడవచ్చని తెలిపారు. ఈ చర్యలతో ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. దశలవారీగా ఈ సంస్కరణలను అమలు చేసేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, వీలైనంత త్వరగా అనవసర నిబంధనలను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేని వ్యవస్థను రూపొందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై కూడా సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని, ఈ సమస్యపై అధికారులు ప్రత్యేక

- మిగతా 2లో



## డీల్ కుదుర్చుకోండి.. లేదా లొంగిపోండి

**పెన్ పవర్ డెస్క్:** ఇరాన్ తమతో ఒప్పందం కుదుర్చు కోవాలని లేదా పూర్తిగా లొంగిపోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్ ద్వంద్వ వైఖరిని అవలంబిస్తోందన్నారు. “ ఆ దేశ నాయకులు మాతో చర్చలు కావాలని కోరుతున్నారు. కానీ బహిరంగంగా నిరాకరిస్తున్నట్లు చెబుతున్నారు. మరోవైపు హర్మూజ్‌ను తామే నిర్వహిస్తున్నామని చెబుతున్నారు. ఆ జలసంధి పూర్తిగా అమెరికా నియంత్రణలో ఉంది. మేము కోరుకుంటే

- మిగతా 2లో



## ‘గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ’ పనుల్లో వేగం పెంచండి

**పెన్ పవర్ డెస్క్:** తీర ప్రాంత పర్యావరణ పరిరక్షణ, కోతల నివారణ చర్యల్లో భాగంగా చేపట్టిన ప్రాజెక్టు గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పనుల్లో వేగం మరింత పెరగాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆదేశించారు. ఈ ఏడాది నిర్దేశిత లక్ష్యాలను వచ్చే రెండు నెలల్లో పూర్తిచేసేలా ప్రణాళికలు రూపొందించుకోవాలని స్పష్టం చేశారు. గ్రేట్ గ్రీన్ వాల్ పనుల పురోగతిపై అటవీశాఖ ఉన్నతాధికారులతో పవన్ సమీక్షించారు. డివిజన్లవారీగా నిర్దేశించిన లక్ష్యాలు ఎంత వరకు పూర్తి చేశారు? ఇప్పటి వరకు ఎన్ని మొక్కలు నాటారు?

- మిగతా 2లో

## కడప ఎయిర్‌పోర్ట్ లంచం కేసు: మాజీ అధికారికి మూడేళ్ల కఠిన కారాగారం

- కడప ఎయిర్‌పోర్ట్ లంచం కేసులో సీబీఐ విచారణ
- 9 ఏళ్ల క్రితం కాంట్రాక్టర్ నుంచి రూ. 50,000 లంచం డిమాండ్ చేసిన వైనం
- రూ. 25,000 తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న సీబీఐ అధికారులు
- మాజీ ఏజీఎం శ్రీనివాసన్‌కు జైలు శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధించిన కోర్టు

- మిగతా 2లో




## రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి

- రైజింగ్ రాయలసీమ కార్యక్రమంలో పాల్గొన్న మాధవ్
- ఈ ప్రాంతం నుంచి ఎంతో మంది సీఎంలు వచ్చారని వ్యాఖ్య
- రాయలసీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని పిలుపు

**పెన్ పవర్ డెస్క్:**కర్నూలు రాయలసీమ విశ్వవిద్యాలయంలో సమర్థ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ‘రైజింగ్ రాయలసీమ’ కార్యక్రమంలో

- మిగతా 2లో






# సొంత వ్యూహాలతో జనసేన సిద్ధమేనా ?

రాజకీయాలు అంటే నిరంతరం పారే నది లాంటివి. ఆ నదిలో కూడా పైకి కనిపించే స్వచ్ఛత లోపల ఉండదు, పైగా గండాలు సుడి గుండాలు ఎన్నో ఉంటాయి. అలాంటి పాలిటిక్స్ అంటేనే టఫెస్ట్ జాబ్ అని అంటారు. ఇక్కడ ఎవరూ ఒకరిని కోరి ముద్దాడరు, అలాగే నెత్తికి ఎక్కించుకుని అందలాలు అందించరు, శోధించి సాధించిన వారికే పగ్గాలూ పట్టాభిషేకాలు దక్కుతాయి. జనసేన ఈ విషయంలో గట్టిగానే ఆత్మ పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అంటున్నారు. జనసేన అధినేత ఎప్పుడూ ఏ వేదిక మీద అయినా ఒక్కటే మాట అంటున్నారు, పొత్తులు కూటములు అంటూ ఆయన మాట్లాడుతున్నారు. పొత్తులు అన్నవి రాజకీయాల్లో వ్యూహం మాత్రమే. వ్యూహాలు కూడా పది వేస్తే అన్నీ హిట్ అవాల్సిన అవసరం లేదు, పైగా ఒకసారి హిట్ అయింది మళ్ళీ అవాలని అసలు లేదు అని రాజకీయ విశ్లేషకులు గుర్తు చేస్తున్నారు.

**మోడీ మీద ఆరాధన :**

ప్రధాని మోడీ మీద ఆరాధన జనసేన అధినేతకు ఉండొచ్చు తప్పు లేదు, ఆయన తనకంటూ ఒక కుటుంబం లేకుండా దేశం కోసం అంకితం అయి పనిచేస్తున్న వారు అని కూడా పవన్ కి ఉండొచ్చు. అయితే దానిని మరీ బాహాటంగా చెప్పాల్సిన అవసరం లేదని అంటున్నారు. పైగా బీజేపీ ఒక పార్టీ జనసేన ఒక పార్టీ అన్నది గుర్తెరగాలి అంటున్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు ఓపెనింగ్ లో మోడీ మీద పవన్ ఆరాధనాభావం అయితే పీక్స్ కి వెళ్ళిందని అంటున్నారు. మోడీని అంటే కన్నీళ్ళు వచ్చాయని ఆయన చెబుతున్నారు. అయితే దానికి ముందూ వెనకా ఎన్నో జరిగాయని కూడా విశ్లేషించుకోవాలి కదా అంటున్నారు. విద్యార్థుల ఉద్యమం ఏకంగా పాతిక రోజులకు పైగా నడిచింది. వారి మీద పోలీసులు దాడి చేశారు. దానికి ప్రతిస్పందనగా అలా మోడీని టార్గెట్ చేయడం జరిగింది అని ఆ వైపు నుంచి వస్తోంది. ఇక జెన్ జీ యూత్ అయితే పవన్ వ్యాఖ్యల మీద సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ చేస్తున్నారు.

**శాశ్వత ప్రధానిగా మోడీ :**

మోడీయే ఎల్లకాలం ప్రధాని అన్నది పవన్ భావన కావచ్చు, ధీమా కావచ్చు, కానీ రాజకీయాల్లో ఎపుడేమి జరుగుతుందో ఎవరికీ తెలియదు అంటారు. అందువల్ల 2029 లో మోడీ బీజేపీ పరిస్థితి ఏంటి అన్నది కూడా చూడాల్సి ఉంటుంది. మోడీ శాశ్వత ప్రధానిగా ఉంటే దేశానికి మేలు అన్నది పవన్ అభిప్రాయం కావచ్చు, కానీ రాజకీయాల్లో ప్రజాస్వామ్యంలో మార్పు సహజం. అందుకే పవన్ మాటలకు కాంగ్రెస్ వంటి పార్టీల నుంచి రియాక్షన్ వస్తోంది అని అంటున్నారు.

**జనసేనకు అండగా :**

జనసేనకు బీజేపీ అండగా ఉంది అన్నది నిజం. ముఖ్యంగా మోడీ పవన్ ని బాగా ఆదరించి అభిమానిస్తున్నారు. కానీ ఎల్ల కాలం ఈ రకమైన పరిస్థితి ఉండకపోవచ్చు అని అంటున్నారు. రేపటి రోజున దేశ రాజకీయ ముఖ చిత్రం మారినపుడు దానికి అనుగుణంగా ఏ పార్టీ అయినా తమ సొంత వ్యూహాలను అజెండాను యాక్షన్ ప్లాన్ ని తయారు చేసుకోవాల్సి ఉంటుందని అంటున్నారు. దాంతో పాటుగా జనసేనను సొంత లక్ష్యాలతో అధికారానికి దగ్గర చేయడానికి ప్రయత్నం చేయాలని కోరుతున్న హితైషులు కూడా ఉన్నారు. మొత్తానికి సందర్భం కాకపోయినా పవన్ తన అభిమానాన్ని మోడీ పట్ల చాటుకున్నారు. ఇపుడు మోడీ ప్రత్యర్థులకు అవి ఏ మాత్రం నచ్చడం లేదని అంటున్నారు. అందుకే రాజకీయాల్లో ఆచీ తూచీ మాట్లాడాలని కూడా సూచనలు వస్తున్నాయి.

# రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి

- మొదటి పేజీ తరువాయి

దృష్టి సారించాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నందున కృష్ణా బేసిన్‌లోకి నీటి లభ్యత పెరిగే అవకాశం ఉందని, కృష్ణా, గోదావరి నదుల నుంచి వచ్చే వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.

వర్షాభావం కారణంగా భవిష్యత్తులో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉందని, దీనికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని, ల్యాబ్ నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# "మిస్టర్ డ్రామారావు" అంటూ కేటీఆర్ పై మంత్రి పొంగులేటి ఫైర్

- మొదటి పేజీ తరువాయి

పెద్ది సుదర్శన్ రెడ్డి మరణాన్ని కేటీఆర్ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని ఆరోపిస్తూ సోమవారం 'ఎక్స్' వేదికగా ఘాటు విమర్శలు చేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి జీవించి ఉన్నప్పుడు ఆయన్ని విస్మరించి, ఇప్పుడు ఆయన మరణంపై రాజకీయం చేస్తున్న 'మిస్టర్ డ్రామారావు' కేటీఆర్ అంటూ పొంగులేటి మండిపడ్డారు. పదేళ్ళు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం, ఉద్యమకారుడైన పెద్ది సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకుండా అవమానించిందని పొంగులేటి ఆరోపించారు. ఎమ్మెల్యేగా ఓటమి పాలైన తర్వాత ఆయనకు కనీసం రాజ్యసభ లేదా ఎమ్మెల్సీ పదవి అయినా ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. సంతోష్ రావు, దామోదర్ రావు వంటి వారికి పదవులు కట్టబెట్టిన బీఆర్ఎస్ నాయకత్వం, పెద్ది సుదర్శన్ రెడ్డిని ఎందుకు విస్మరించిందని ఆయన ప్రశ్నించారు.

తమ కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ది సుదర్శన్ రెడ్డిని వైద్య చికిత్స కోసం వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తరలించేందుకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసిందని, ఆయన అంత్యక్రియలను అధికారిక పోలీసు లాంఛనాలతో నిర్వహించి గౌరవించిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఉద్యమకారులను కేవలం ఓట్ల కోసం వాడుకుని, అధికారం, కీలక పదవులన్నీ కల్వకుంట్ల కుటుంబమే

అనుభవించడం బీఆర్ఎస్‌కు అలవాటుగా మారిందని ఆయన ఆరోపించారు. మరణాలను సైతం రాజకీయ లబ్ధి కోసం వాడుకుంటున్న బీఆర్ఎస్ పార్టీకి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలు మరోసారి గుణపాఠం చెప్పడం ఖాయమని పొంగులేటి ధ్వజమెత్తారు.

# కర్ణాటక కేబినెట్ విస్తరణ: చివరి నిమిషంలో మార్పులతో కాంగ్రెస్‌లో అసమ్మతి జ్వాలలు

కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణ ఆ పార్టీలో తీవ్ర అసంతృప్తిని, అంతర్గత విభేదాలను రాజేసింది. మంత్రి పదవుల ఖరారులో కాంగ్రెస్ అధిష్ఠానం చివరి నిమిషంలో మార్పులు చేయడంతో, పదవులు ఆశించి భంగపడిన పలువురు ఎమ్మెల్యేలు బహిరంగంగానే తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. కొందరు రాజీనామాకు సిద్ధమవగా, మరికొందరి మద్దతుదారులు ఆందోళనలకు దిగారు.

సోమవారం నాడు మొత్తం 20 మంది శాసనసభ్యులతో మంత్రివర్గాన్ని విస్తరించాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. అయితే, తుది జాబితా నుంచి మంకాల్ ఎస్. వైద్య పేరును తొలగించి, ఆయన స్థానంలో సీనియర్ లింగాయత్ నేత, మాజీ మంత్రి ఎస్.ఎస్. మల్లికార్జున్‌ను చేర్చడం వివాదానికి దారితీసింది. ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను సమతుల్యం చేసేందుకే ఈ మార్పు చేసినట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మంత్రి పదవి దక్కకపోవడంపై ఇండి నియోజకవర్గ ఎమ్మెల్యే యశ్వంత్ రాయగౌడ పాటిల్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి నిమిషం వరకు హామీ ఇచ్చి మోసం చేశారని, ఇది తనపై జరిగిన పెద్ద కుట్ర అని ఆయన ఆరోపించారు. స్పీకర్‌కు సమర్పించేందుకు తన రాజీనామా లేఖను కూడా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. మరో ఎమ్మెల్యే, మాజీ మంత్రి బేలూరు గోపాలకృష్ణ సైతం తన శాసనసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. పార్టీకి విధేయులుగా ఉన్న వారిని విస్మరించి, రాజకీయ పలుకుబడి ఉన్న కుటుంబాలకే ప్రాధాన్యం ఇచ్చారని ఆయన విమర్శించారు. వీరితో పాటు సీనియర్ నేతలు హంపనగౌడ బదర్లి, అశోక్ పట్టణ్, రాఘవేంద్ర హిట్నాల్ వంటి వారు కూడా తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. మరోవైపు, ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన తన్వీర్ సేఠ్‌కు మంత్రి పదవి ఇవ్వలేదన్న మనస్తాపంతో ఆయన అనుచరుడు ఒకరు విషం తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులకు అద్దం పడుతోంది. ఈ పరిణామాల మధ్యే నేడు సాయంత్రం లోక్ భవన్ ప్రాంగణంలో కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది.

# నిమ్స్‌లో 1000 రోబోటిక్ సర్జరీలు.. దేశంలోనే కొత్త రికార్డ్!

- మొదటి పేజీ తరువాయి

సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ, సర్జికల్ ఆంకాలజీ, అనస్థీషియాలజీ, నర్సింగ్, ఆపరేషన్ థియేటర్ సిబ్బందిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి (నిమ్స్ పాలకమండలి అధ్యక్షుడు) ప్రత్యేకంగా అభినందించారు. మొత్తం 1000 శస్త్రచికిత్సలలో యూరాలజీ విభాగం 590, సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ 248, సర్జికల్ ఆంకాలజీ 162 సర్జరీలు నిర్వహించాయి. వీటిలో 90 శాతానికి పైగా ఆపరేషన్లను ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) పథకాల ద్వారా ఉచితంగా అందించడం గమనార్హం. రాడికల్ ప్రోస్టేటెక్టమీ, రాడికల్ సిస్టెక్టమీ, క్లిష్టమైన రోబోటిక్ రీనల్ ట్రాన్స్‌ప్లాంటేషన్ వంటి అత్యంత సంక్లిష్టమైన శస్త్రచికిత్సలను వైద్య బృందం విజయవంతంగా పూర్తి చేసింది. రోబోటిక్ శస్త్రచికిత్సల వల్ల కచ్చితత్వం మెరుగుపడుతుందని, శస్త్రచికిత్స అనంతరం

నొప్పి, రక్తస్రావం తగ్గడంతో పాటు రోగులు వేగంగా కోలుకుని డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. సామాన్య పౌరులకు అత్యుత్తమ వైద్య సేవలను చేరువ చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొంటూ నిమ్స్ బృందాన్ని ప్రశంసించారు.

# కడప ఎయిర్‌పోర్ట్ లంచం కేసు: మాజీ అధికారికి మూడేళ్ల కఠిన కారాగారం

కడప ఎయిర్‌పోర్ట్‌లో తొమ్మిదేళ్ల క్రితం నమోదైన లంచం కేసులో కర్నూలులోని సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సోమవారం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న ఎయిర్‌పోర్ట్ మాజీ అధికారికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 50,000 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది.

వివరాల్లోకి వెళితే, కడప ఎయిర్‌పోర్ట్‌లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఎయిర్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్)గా, తాత్కాలిక ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్‌గా పనిచేసిన ముకుందగిరి రంగాచారి శ్రీనివాసన్, ఓ కాంట్రాక్టర్‌ను లంచం డిమాండ్ చేశారు. ఆ కాంట్రాక్టర్‌కు రావాల్సిన పెండింగ్ బిల్లులను త్వరగా ప్రాసెస్ చేసేందుకు, అతని సంస్థను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టకుండా ఉండేందుకు రూ. 50,000 లంచం ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.

ఈ వ్యవహారంపై బాధితుడు సీబీఐని ఆశ్రయించడంతో 2015 జూలై 24న శ్రీనివాసన్‌పై కేసు నమోదైంది. అనంతరం, లంచంలో మొదటి విడతగా రూ. 25,000 నగదు తీసుకుంటుండగా సీబీఐ అధికారులు ఆయన్ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. తన అధికారిక హోదాను దుర్వినియోగం చేసి లంచం డిమాండ్ చేసినట్లు సీబీఐ తన దర్యాప్తులో నిర్ధారించింది. ఈ కేసుకు సంబంధించి లోతైన దర్యాప్తు జరిపిన సీబీఐ, 2016 ఫిబ్రవరి 29న కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసింది. సుదీర్ఘ విచారణ అనంతరం, తాజాగా సాక్ష్యాధారాలను పరిశీలించిన కర్నూలు సీబీఐ ప్రత్యేక కోర్టు.. శ్రీనివాసన్‌ను దోషిగా నిర్ధారిస్తూ పైవిధంగా శిక్ష ఖరారు చేసింది. ఈ మేరకు సీబీఐ ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించింది.

# మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల కేసులో తీర్పు.. నిర్దోషిగా బ్రిజ్ భూషణ్

మహిళా రెజ్లర్లపై లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బీజేపీ నేత బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్‌కు భారీ ఊరట లభించింది. ఈ కేసులో ఆయనను, మరో నిందితుడు వినోద్ తోమర్‌ను నిర్దోషులుగా తేలుస్తూ ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నేడు తీర్పు వెలువరించింది. దీంతో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ కేసుకు తెరపడినట్లయింది. తీర్పు వెలువడిన వెంటనే బ్రిజ్ భూషణ్ 'ఎన్డీటీవీ'తో మాట్లాడుతూ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. "నాపై ఆరోపణలు వచ్చిన రోజే చెప్పాను.. అవి రుజువైతే ఉరి వేసుకుంటానని. ఈ రోజు కోర్టు నన్ను గౌరవప్రదంగా నిర్దోషిగా తేల్చింది. జరిగిందేదో జరిగిపోయింది" అని ఆయన వ్యాఖ్యానించారు. డబ్ల్యూఎఫ్ఐ చీఫ్‌గా ఉన్నప్పుడు బ్రిజ్ భూషణ్ తమపై లైంగిక వేధింపులకు పాల్పడ్డారంటూ పలువురు మహిళా రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టిన విషయం తెలిసిందే. ఈ నిరసనల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. విచారణ పూర్తి చేసిన అనంతరం 2023 జూన్ 15న సుమారు 1500 పేజీల ఛార్జ్‌షీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.

భారత రెజ్లింగ్ సమాఖ్య అధిపతిగా ఉన్న సమయంలో స్వదేశీ, విదేశీ మహిళా రెజ్లర్ల పట్ల బ్రిజ్ భూషణ్ అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి. సుదీర్ఘ విచారణ అనంతరం కోర్టు ఆయనను, సహ నిందితుడు వినోద్ తోమర్‌ను నిర్దోషులుగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది.

# టీటీడీ ఆసుపత్రుల్లో మందుల కొనుగోళ్లలో భారీ అవినీతి

- మొదటి పేజీ తరువాయి

చేసుకుంటున్నారని ఆరోపించారు. మంత్రి నారా లోకేశ్ అమలు చేస్తున్న 'రెడ్ బుక్' రాజ్యాంగం వల్లే రాష్ట్రంలో హింస, అవినీతి కరాళ నృత్యం చేస్తున్నాయని భూమన విమర్శించారు. ప్రాణరక్షక మందుల కొనుగోళ్ల వెనుక ఉన్న ఈ దిగజారుడు కుట్రపై తక్షణమే సమగ్ర విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఏపీ' పనుల్లో వేగం పెంచండి

- మొదటి పేజీ తరువాయి

ఈ ఏడాది మడ అడవులు ఎంత విస్తీర్ణంలో నాటనున్నారు? తదితర వివరాలను అంశాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రేట్ గ్రీన్ వాల్ లక్ష్యసాధనలో భాగంగా గత రెండేళ్లలో సాధించిన పురోగతికి జాతీయ స్థాయి గుర్తింపు లభించిన అంశాన్ని పవన్ గుర్తు చేశారు. మడ అడవుల విస్తరణలో దేశంలో రెండో స్థానం సాధించేందుకు కృషి చేసిన అధికారులకు అభినందనలు తెలిపారు.

# డీల్ కుదుర్చుకోండి.. లేదా లొంగిపోండి

- మొదటి పేజీ తరువాయి

తప్ప ఇరాన్‌కు ఏదీ చేరదు. ఆ దేశం వద్ద ఎప్పటికీ అణ్వాయుధం ఉండదు" అని ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. దాడులు ఆపాలని తమ బలగాలను ఆదేశించానని చెప్పిన సంగతి తెలిసిందే. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత జరగబోయే అతిపెద్ద దాడికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేశానన్న ట్రంప్.. గల్ఫ్‌లోని మిత్రదేశాలైన ఖతార్, సౌదీ అరేబియా, యూఏఈ విజ్ఞప్తి మేరకు తన నిర్ణయాన్ని వాయిదా వేసుకున్నట్లు చెప్పారు. ఆయా దేశాల ఉన్నతాధికారులతో మాట్లాడిన తర్వాత ఇరాన్‌తో దౌత్యానికి మరింత అవకాశం ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. ఒప్పందం ఖరారు కాకపోతే మళ్లీ దాడులకు దిగుతామని హెచ్చరించారు. కాగా, ఇరాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఘాయి.. ట్రంప్ వ్యాఖ్యలను కొట్టిపారేశారు. వాషింగ్టన్‌తో చర్చలు జరపడం లేదని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ఏకైక చర్చలు జలసంధికి అవతలి వైపున ఉన్న ఒమన్‌తో మాత్రమేనని చెప్పారు. అది కూడా హర్మూజ్ గుండా తాత్కాలిక సురక్షిత నౌకాయాన మార్గాన్ని ఏర్పాటు చేయడం వరకేనని స్పష్టం చేశారు. ఈ నేపథ్యలో ట్రంప్ హెచ్చరికలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# బీజేపీకి భారీ షాక్.. బంకీపూర్ కోట బద్దలు కొట్టిన ప్రశాంత్ కిశోర్

- మొదటి పేజీ తరువాయి

ఉప ఎన్నికలో ఆయన ఘన విజయం సాధించారు. దాదాపు మూడు దశాబ్దాలుగా బీజేపీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానంలో, ఆ పార్టీ అభ్యర్థి నీరజ్ కుమార్ సిన్హాపై సుమారు 19,324 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు. సోమవారం జరిగిన ఓట్ల లెక్కింపులో మొత్తం 32 రౌండ్ల ముగిసేసరికి ప్రశాంత్ కిశోర్‌కు 64,151 ఓట్లు రాగా, బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్‌కు 44,827 ఓట్లు పోలయ్యాయి. ఇక ఆర్జేడీ అభ్యర్థి రేఖా కుమారి 14,273 ఓట్లతో మూడో స్థానానికే పరిమితమయ్యారు. ఈ విజయంతో ప్రశాంత్ కిశోర్ తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టనున్నారు. ఆయన స్థాపించిన జన సురాజ్ పార్టీకి సైతం ఇదే తొలి ఎన్నికల విజయం కావడం విశేషం. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ రాజ్యసభకు ఎన్నిక కావడంతో బంకీపూర్ స్థానానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. 1995 నుంచి (గతంలో పట్నా పశ్చిమ స్థానంగా పిలిచేవారు) ఈ నియోజకవర్గం బీజేపీకి తిరుగులేని కోటగా ఉంది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జన సురాజ్ పార్టీ అనేక స్థానాల్లో పోటీ చేసినప్పటికీ ఒక్క చోట కూడా విజయం సాధించలేకపోయింది. ఈ నేపథ్యంలో పీకే సాధించిన విజయం ఆ పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ ఫలితంపై బీహార్ ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరి, మంత్రి విజయ్ కుమార్ సిన్హా స్పందిస్తూ, ప్రజా తీర్పును గౌరవిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రశాంత్ కిశోర్‌కు అభినందనలు తెలియజేశారు. ఈ ఉప ఎన్నికలో కేవలం 34.30 శాతం మాత్రమే పోలింగ్ నమోదు కావడం గమనార్హం. పాట్నా లాంటి పట్టణ ప్రాంతంలో, బీజేపీకి అత్యంత పట్టున్న స్థానంలో ప్రశాంత్ కిశోర్ విజయం సాధించడం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# రాయలసీమ వనరులు తీవ్రంగా దోపిడీకి గురయ్యాయి

- మొదటి పేజీ తరువాయి

బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా సీమ ప్రాంత స్థితిగతులు, ఎదుర్కొంటున్న సవాళ్లు మరియు భవిష్యత్ కార్యాచరణపై ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి రాయలసీమ ప్రాంతం తీవ్ర వెనుకబాటుతనానికి గురైందని, ఇక్కడి ప్రాకృతిక, మానవ వనరులు దోపిడీకి గురయ్యాయని అన్నారు. ఈ ప్రాంతం నుంచి ఎందరో ముఖ్యమంత్రులు ప్రాతినిధ్యం వహించినప్పటికీ.. రాయలసీమ అభివృద్ధిలో ఎందుకు వెనుకబడిపోయిందో అర్థం కాని పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వెనుకబాటుతనాన్ని అధిగమించేందుకు నాయకులు, మేధావులు ఒకే తాటిపైకి వచ్చి సీమ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రచించాలని పిలుపునిచ్చారు. సీమ పురోగతి కోసం ఆయన 'ప్రజలు, పాడిపంటలు, పరిశ్రమలు, పర్యాటకం, పర్యావరణం' విధానాన్ని సూచించారు. వచ్చే 20 ఏళ్లలో రాయలసీమను ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై సమగ్ర డాక్యుమెంటరీని రూపొందించడమే కాకుండా, దాన్ని ఆచరణలో సాధించి తీరాలని అన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం ।అనకాపల్లి। అల్లూరి జిల్లా

# నేటి మొక్కలే రేపటి వృక్షాలు.



జిల్లా కలెక్టర్ నిషాంతి టి.,డీ ఎఫ్ ఓ ఉమామహేశ్వరి.

**అరకులోయ పెన్ పవర్ ఆగస్టు 3:**ప్రకృతి పరిరక్షణ విద్యార్థుల బాధ్యతలను గుర్తించుకొనేలా" నేటి బాలలే-రేపటి పౌరులు" నేటి మొక్కలే - రేపటి వృక్షాలు అనే విధంగా " అల్లూరి జిల్లా ఆరణ్య అనే నినాథంతో దూరదృష్టితో ప్రతిష్టాత్మకంగా "రూపకల్పన చేసిన అల్లూరి జిల్లా-అరణ్య" అనే కార్యక్రమం అరకులోయ మండలం బొండం మజ్జివలస గ్రామంలో సోమవారం అల్లూరి జిల్లా కలెక్టర్ నిశాంతి.అటవీ శాఖ అధికారులు అరణ్య కార్యక్రమంలో మొక్కలు నాటరు.జిల్లా మెజిస్ట్రేట్ వారు ముందుగా మొక్క నాటి - ఏకలవ్య స్కూల్ నందు సంబంధిత బ్రోచర్ ను ప్రారంభించినారు. జిల్లా కలెక్ట కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన బి విద్యను అభ్యశించి, నాలుగు ప్రకృతిని బి మన వనరులను - మన అటవీ సంపాదనలను పెంపోదించు కోవడానికి వాటి పరిరక్షణ బాధ్యతలను విద్యార్థులకు తెలియజేన, ప్రతి ఒక్కరూ ఎనిమిది మొక్కల కంటే తక్కువ కాకుండా, విరిరిగా మొక్కలను పెంచాలని" భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలవాలని పిలుపు నిచ్చారు. అల్లూరి - అరణ్య ప్రోగ్రామ్ ను సంబంధిత ఆటవి శాఖ అధికారలు జిల్లా మొత్తం ఉన్న స్కూలలో విరివిగా ప్రోగామ్స్ చెయ్యాలని అటవనాఖ అధికారులకు వారు ఆదేశించారు. పచ్చదనం - పరిరక్షణ అటవీ ప్రాంతాలను వీక్షించడం ద్వారా -- జీవ వైవిద్యాన్ని కాపాడుకోవడం, బాధ్యతగా విద్యార్థులను చైతన్యం పంచి" "బావి - భారత - షారులుగా తీర్చిదిద్దాలని వారు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ అధికారి కె. ఉమామహేశ్వరి రేంజ్ అధికారులు శ్రీరాజా,బాబు, కోటేశ్వరరావు, సీతారం, మండల ఎం.పి.డి.ఓ, స్కూల్ యాజమాన్యం, అల్లూరి జిల్లా పాడేరు చింతపల్లి డివిజన్ల అటవీ అధికార సిబ్బంధి, తదితరులు పాల్గొన్నారు.

# మా గ్రామానికి తారురోడ్డు వచేస్తోంది ఓచ్..

**తురకల మెట్ట బంగారు మెట్ట గ్రామ ప్రజల్లో సంతోషం**

**హుకుంపేట మండలం మత్స్య పురం పంచాయతీలో**

**రూ.4.50 కోట్ల బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన**

**హుకుంపేట పెన్ పవర్ ఆగస్ట్ 03:**హుకుంపేట మండలం మత్స్యపురం పంచాయతీ పరిధిలోని తురకలమెట్ట నుండి బంగారుమెట్ట వరకు రూ.4.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసారు
ఈ కార్యక్రమానికి అరకు టీడీపీ ఇన్‌చార్జి, మరియు ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం రీజినల్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ రహదారి నిర్మాణంతో స్థానిక ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో పాటు గ్రామాల అభివృద్ధికి, ఆర్థిక కార్యకలాపాలకు ఊతం లభిస్తుందని అన్నారు.
స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఈ రహదారి నిర్మాణం ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీ నాయకులు,అధికారులు, గ్రామ పెద్దలు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# "మురిపించిన వరుణుడు"

**ఆశ పెట్టి నిరాశ చేసిన వర్షం - ఉక్కపోతతో విశాఖ జనం**

**విశాఖ తూర్పు పెన్ పవర్ ఆగస్టు03:**రెండు రోజులుగా ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న విశాఖ నగరవాసులకు సోమవారం సాయంత్రం వరుణుడు కాస్త కరుణ చూపాడు. ఈదురు గాలులతో కూడిన చినుకులు పడటంతో "ఇక భారీ వర్షం ఖాయం" అని ప్రజలు సంతోషించారు. కానీ ఆ ఆనందం అరగంట కూడా నిలవలేదు. సాయంత్రం సమయంలో వీచిన ఈదురు గాలులతో పాటు కురిసిన జల్లులు నగరంలోని పలు ప్రాంతాల్లో ఉపశమనం కలిగించాయి. బీచ్ రోడ్డు, జగదాంబ సెంటర్, ఆరిలోవ తదితర ప్రాంతాల్లో ప్రజలు ఇళ్ల నుండి బయటికి వచ్చి చల్లని గాలిని ఆస్వాదించారు. అయితే వర్షం ఆగిన వెంటనే తిరిగి ఉక్కపోత ప్రారంభమైంది. కారు మబ్బులు కమ్ముకున్నా ఆశించిన స్థాయిలో వర్షం పడలేదు. కొన్ని చోట్ల చిరుజల్లులు పడి ఆగిపోయాయి. దీంతో పాటు అప్పుడప్పుడు కరెంటు కోతలు కూడా ప్రజలకు చుక్కలు చూపించాయి. భారీ వర్షం కోసం ఎదురుచూస్తున్న ప్రజలకు వాతావరణం ఎప్పుడు కరుణిస్తుందో వేచి చూడాల్సిందే.



# ఆగస్టు 5న విశాఖకు మంత్రి నారా లోకేష్

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 3:** రాష్ట్ర విద్య, ఐటీ మరియు ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ ఈ నెల 5వ తేదీన విశాఖపట్నం పర్యటనకు రానున్నారు. ఈ సందర్భంగా నగరంలో నిర్వహించనున్న పలు అధికారిక, అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొననున్నారు. మంత్రి పర్యటనకు సంబంధించి జిల్లా యంత్రాంగం, సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నారు. మంత్రి పాల్గొనే కార్యక్రమాలకు సంబంధించిన పూర్తి షెడ్యూల్‌ను త్వరలో అధికారికంగా విడుదల చేయనున్నట్లు సమాచారం. రాజకీయ, అధికార వర్గాల్లో మంత్రి పర్యటనకు ప్రాధాన్యత నెలకొంది.

## ఆగస్టు 7, 8, 9న బంద్‌లు, ర్యాలీలకు అనుమతి లేదు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఆగస్టు 3:** ఆగస్టు 7, 8, 9 తేదీల్లో కొన్ని సంఘాలు బంద్‌లు, ర్యాలీలు, ధర్నాలు, ఇతర కార్యక్రమాలకు పిలుపునిచ్చినట్లు పోలీసుల దృష్టికి వచ్చిందని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ తెలిపారు. జిల్లాలో ఎలాంటి ర్యాలీలు, రహదారి దిగ్బంధనలు, బంద్‌ల నిర్వహణకు పోలీసు శాఖ అనుమతి ఇవ్వలేదని స్పష్టం చేశారు.అనుమతి లేకుండా ర్యాలీలు, బంద్‌లు నిర్వహించడం, ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగించడం, ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను బలవంతంగా మూసివేయించడం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం, ప్రభుత్వ, ప్రైవేటు ఆస్తులకు నష్టం కలిగించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ముందస్తు అనుమతి లేకుండా బంద్‌లు, ర్యాలీలు నిర్వహించినా, వాటిలో పాల్గొన్నా, ఇతరులను ప్రేరేపించినా భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)తో పాటు అమలులో ఉన్న ఇతర చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు అవసరమైన అన్ని భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు.ప్రజలు వదంతులు, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న అసత్య సమాచారాన్ని నమ్మవద్దని, తమ దైనందిన కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించాలని ఎస్పీ సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

# గంజాయి స్మగ్లర్ల పట్ల కఠినంగా వ్యవహరించాలి

**స్పీకర్ అయ్యన్నపాత్రుడు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 03) :**గంజాయి స్మగ్లర్ల పట్ల కఠినంగా వ్యవహరిస్తేనే అక్రమ రవాణాను అదుపు చేయగలమని నర్సీపట్నంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంకల్పం 2.0 సభలో ఆయన స్పష్టం చేశారు. స్టార్ హోమ్స్‌లో అనకాపల్లి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు, గంజాయి వినియోగంపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఎపి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ప్రముఖ సినీ నటుడు బ్రహ్మాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా, నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు పోలీస్ శాఖ తరపున ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆలోచింపజేశాయి. స్పీకర్ అయ్యన్నపాత్రుడు జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణం కోసం పోలీసు శాఖ చేపట్టిన ఈ అవగాహన కార్యక్రమం ఎంతో అభినందనీయమన్నారు. అయితే కేవలం ఉపన్యాసాలు, అవగాహన సదస్సుల వల్ల సమాజంలో మార్పు రాదని, గంజాయి రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. గంజాయి విక్రయదారులు, రవాణా చేసే మూలాలపై ఉక్కుపాదం మోపాలన్నారు. ?ముఖ్యంగా గంజాయి ముఠాలు విద్యార్థులను, యువతను టార్గెట్ చేస్తూ, వారిని ఆశజూపి గంజాయి సరఫరాకు వాహకాలుగా వాడుకుంటున్నారని స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు విలాసవంతమైన బైకులు, అధిక మొత్తంలో డబ్బులు ఎలా వినియోగిస్తున్నారో గమనించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గతంలో అనకాపల్లి పరిధిలో గంజాయి వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుని, వారి ఆస్తులను సైతం ప్రభుత్వం జప్తు చేసిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అదే రీతిలో ఇప్పుడు కూడా గంజాయి విక్రయదారుల ఆస్తులను జప్తు చేయాలని పోలీసులను కోరారు.

?నర్సీపట్నం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణకు, రాత్రివేళల్లో అక్రమ కార్యకలాపాలను అరికట్టడానికి ఎస్పీతో కలిసి 65 సీసీ కెమెరాలను అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. పట్టణంలోని ప్రతి మూల పోలీసు నిఘాలో ఉంటుందని, తప్పు చేసిన వారు తప్పించుకోలేరని హెచ్చరించారు. సినీ నటుడు బ్రహ్మాజీ మాట్లాడుతూ కాలేజీ వయసులోనే మనల్ని చెడగొట్టే స్నేహితులు ఉంటారని వారితో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ యువత ఈజీ మనీ కోసం ఆశపడి భవిష్యత్తు పాడు చేసుకోవద్దన్నారు. గంజాయి కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని అలాంటి వారి వివరాలను గోపిగా ఉంచుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం జడ్పిటిసి సుకల రమణమ్మ, జనసేన నర్సీపట్నం ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర, నర్సీపట్నం టౌన్, రూరల్ సిఐ లు గఫూర్, రేవతమ్మ మరియు డివిజన్లోని ఎస్ఐలు పాల్గొన్నారు. వివిధ కాలేజీల నుండి సుమారు 1500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.



01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# కూటమి ప్రభుత్వంలోనే మున్సిపాలిటీలో అభివృద్ధి

**-నర్సీపట్నంలో రూ.2.03 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం**

**నర్సీపట్నం, పెన్ పవర్ (ఆగస్టు 03) :**నర్సీపట్నం మున్సిపాలిటీలో రూ.2.03 కోట్ల విలువైన అభివృద్ధి పనులను మాజీ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి సోమవారం ఘనంగా ప్రారంభించారు. పెద్ద బొడ్డేపల్లి 10వ వార్డు మరియు 11వ వార్డులలో విస్తృతంగా నిర్వహించిన కార్యక్రమాల్లో పద్మావతి ముఖ్య అతిథిగా పాల్గొని, మౌలిక వసతుల పనులను ఆవిష్కరించారు.
?ఈ సందర్భంగా చింతకాయల పద్మావతి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మరియు కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. నర్సీపట్నం మున్సిపాలిటీ వ్యాప్తంగా రూ.32 కోట్ల అంచనా వ్యయంతో 189 రకాల అభివృద్ధి పనులు రోడ్లు, కాలువలు, కల్వర్టులు శరవేగంగా జరుగుతున్నాయని, గత వారం రోజులుగా వివిధ వార్డుల్లో ప్రారంభోత్సవాలు చేసుకుంటున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా 10వ వార్డులో ?80 లక్షల విలువైన పనులు, 11వ వార్డులో ?1 కోటి 21 లక్షల 59 వేల విలువైన పనులను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. ?గత ప్రభుత్వ హయాంలో మున్సిపాలిటీలో కనీస పనులు జరగలేదని, దీపాలు వెలగక, చెత్త పేరుకుపోయి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మున్సిపాలిటీ పరిధిలో 1075 వీధిదీపాలకు మరమ్మతులు చేయించడంతో పాటు, 700 కొత్త లైట్లు, 140 విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశామన్నారు. బలిఘట్టం వద్ద రూ.2 కోట్లతో చెత్తను జిందాల్ కంపెనీకి తరలించే ఏర్పాటు చేయడమే కాకుండా, రూ.3.5 కోట్లతో వ్యర్థాల సంస్కరణ యూనిట్ (ప్రాసెసింగ్ యూనిట్) ఏర్పాటు చేసి వర్మీ కంపోస్ట్ తయారు చేసే దిశగా అడుగులు వేశామని తెలిపారు. అంతేకాకుండా, రూ.185 కోట్ల వ్యయంతో ప్రతి ఇంటికీ తాగునీటి కొళాయి అందించే బృహత్తర పథకం పనులు ప్రారంభమయ్యాయని, ఏడాదిన్నరలో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన నీటిని అందిస్తామని హామీ ఇచ్చారు. ఊరి సంక్షేమం, అభివృద్ధి కోసం కష్టపడే నాయకులను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు.
?10వ వార్డు ఇన్చార్జ్ రాజుల నాయుడు మాట్లాడుతూ గతంలో తమ వార్డులో రోడ్లు, మదుములు లేక తీవ్ర ఇబ్బందులు పడ్డామని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత స్పీకర్, పద్మావతి ప్రత్యేక చొరవతో వార్డు అభివృద్ధికి ?80 లక్షల వరకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ రోజు ?14.70 లక్షల వ్యయంతో చేపట్టిన పనులకు శ్రీకారం చుట్టామని, ప్రతి ఒక్క రోడ్డును క్రమంగా పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.
?ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ ఆదిలక్ష్మి, రెడ్డి అప్పలనాయుడు, అమీర్, కృష్ణమూర్తి, ధనలక్ష్మి, వివిధ వార్డుల ఇన్చార్జులు, కూటమి శ్రేణులు మరియు స్థానిక ప్రజలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## 'మీ భూమి--మీ హక్కు' పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,ఆగస్టు 3** :ప్రభుత్వం ఆదేశాల మేరకు, అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సూచనలతో గూడెం కొత్తవీధి మండలంలో 'మీ భూమి--మీ హక్కు' కార్యక్రమంలో భాగంగా పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మండల తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆగస్టు 5న బూసులు గ్రామంలో, ఆగస్టు 6న కొక్కితపాడు గ్రామంలో, ఆగస్టు 7న సిగినాపల్లి గ్రామంలో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన రైతులు, ప్రజలు, ప్రజాప్రతినిధులు కార్యక్రమాలకు హాజరై పట్టాదారు పాస్‌పుస్తకాలను స్వీకరించాలని తహసీల్దార్ కోరారు. భూ హక్కులకు సంబంధించిన పత్రాలను రైతులకు అందించడమే కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.

# సీతమ్మధార రైతు బజార్‌లో తక్కువ ధరకే అదనపు బియ్యం విక్రయాలు ప్రారంభం



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 3:** ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటులో ఉంచే లక్ష్యంతో సీతమ్మధార రైతు బజార్‌లో స్టీమ్ రైస్, రా రైస్ విక్రయాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌ను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి, స్థానిక ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి సోమవారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా బియ్యం విక్రయాల విధానం, ధరలు, అందుబాటు అంశాలను పరిశీలించిన వారు అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. రైతు బజార్‌కు వచ్చే వినియోగదారులు ఈ ప్రత్యేక కౌంటర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రజలకు నాణ్యమైన స్టీమ్ రైస్, రా రైస్‌ను అందుబాటులోకి తీసుకురావడంలో భాగంగా జిల్లాలో తొలి దశలో ఏడు రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.
ప్రస్తుతం రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబ సభ్యుడికి ఉచితంగా నెలకు 5 కిలోల బియ్యం అందజేస్తుండగా, కొత్తగా ఏర్పాటు చేసిన ఈ కౌంటర్ల ద్వారా రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి నెలకు అదనంగా 10 కిలోల బియ్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు అందించే అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.
సుంకరమెట్ట పీహెచ్‌సీకి డిజిటల్ వైద్య సేవలు

## టాటా సంజీవని డిజిటల్ నర్వ్ సెంటర్ పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక

**మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,ఆగస్టు 3:** మారుమూల గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు నాణ్యమైన, సులభతరమైన డిజిటల్ వైద్య సేవలను అందించేందుకు సుంకరమెట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 'టాటా సంజీవని డిజిటల్ నర్వ్ సెంటర్' పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందని అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ టి.నిశాంతి తెలిపారు. సోమవారం సుంకరమెట్ట పీహెచ్‌సీని సందర్శించిన కలెక్టర్ డిజిటల్ ఆరోగ్య సేవల అమలును పరిశీలించి అధికారులతో సమీక్షించారు. పీహెచ్‌సీ పరిధిలోని నాలుగు గ్రామపంచాయతీలకు చెందిన ప్రతి కుటుంబం, ప్రతి పౌరుడి ఆరోగ్య వివరాలను సంజీవని రిజిస్ట్రేషన్ ద్వారా డిజిటల్‌గా నమోదు చేయనున్నట్లు తెలిపారు. తద్వారా అవసరమైన సమయంలో సంబంధిత ఆరోగ్య సమాచారాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి వేగంగా వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుందన్నారు.టాటా సంజీవని డిజిటల్ నర్వ్ సెంటర్ ద్వారా వైద్యుల అపాయింట్‌మెంట్లు, నిపుణులైన వైద్యులతో వీడియో కాల్ ద్వారా సంప్రదింపులు, అవసరమైతే స్పెషలిస్ట్ వైద్యులకు రిఫరల్, డయాగ్నస్టిక్ పరీక్షల అపాయింట్‌మెంట్లు, ప్రభుత్వ ఆరోగ్య పథకాలపై సమాచారం, ఆరోగ్య మార్గదర్శకాలు వంటి సేవలు అందుబాటులో ఉంటాయని కలెక్టర్ తెలిపారు.పీహెచ్‌సీ పరిధిలోని ప్రజలు 155337 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సేవలు పొందవచ్చన్నారు. సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ సేవలు పూర్తిగా ఉచితమని తెలిపారు.ప్రజలు 'సంజీవని సిటిజన్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని అపాయింట్‌మెంట్ బుకింగ్, వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల నిర్వహణ, వాయిస్ ఆధారిత వైద్య సమాచార సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.డిజిటల్ ఆరోగ్య రికార్డుల నిర్వహణతో అత్యవసర సమయాల్లో వేగవంతమైన, సమర్థవంతమైన వైద్య సేవలు అందించడంతో పాటు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయడమే ప్రాజెక్టు ప్రధాన ఉద్దేశ్యమన్నారు.అనంతరం వైద్య సిబ్బంది, బాలింతలతో కలిసి కలెక్టర్ ప్రపంచ తల్లిపాల వారోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహిస్తున్న తల్లిపాల వారోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా పాడేరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఆదిత్య వర్మ మాట్లాడుతూ.. పీహెచ్‌సీలో మౌలిక వసతులను మరింత మెరుగుపరచడంతో పాటు ఆరోగ్య సేవలకు సంబంధించిన రికార్డులను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు డీఎంహెచ్‌ఓ డాక్టర్ బాలమురళీకృష్ణ, ఎన్‌సీడీ--ఆర్‌బీఎస్‌కే కోఆర్డినేటర్ డాక్టర్ డి.ప్రతాప్, టాటా సంజీవని డిజిటల్ నర్వ్ సెంటర్ ఇంప్లిమెంటేషన్ స్పెషలిస్ట్ గోపీచంద్, పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ కె.ఉపేంద్ర, డాక్టర్ కె.ఎస్.ఉదయ్ కుమార్, గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ ఈఈ కె.వేణుగోపాల్, డిప్యూటీ డీఎంఓ పి.సింహాచలం, డీపీఎచ్‌ఎన్‌ఓ జి.భూలోకమ్మ, అరకు ఎంపీడీవో వీసం ప్రసాద్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంగవరం విషాదం: బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 3 :** గంగవరం తీరంలో జరిగిన విషాద ఘటనలో మృతి చెందిన కొత్త జాలారిపేటకు చెందిన యువతి సురకల నీతు కుటుంబాన్ని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే, జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షుడు వంశీకృష్ణ శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు.
మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చిన ఎమ్మెల్యే ఘటన పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యురాలిని కోల్పోయిన వారి బాధలో తాము భాగస్వాములమని పేర్కొంటూ, ఈ క్లిష్ట సమయంలో ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.
అనంతరం సంబంధిత పోలీసు అధికారులు, నేవీ సిబ్బందితో మాట్లాడిన ఎమ్మెల్యే, మృతదేహాన్ని వెలికితీసేందుకు అవసరమైన చర్యలను మరింత వేగవంతం చేయాలని సూచించారు. అలాగే బాధిత కుటుంబానికి ప్రభుత్వ సహాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.
ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, కుటుంబ సభ్యురాలిని కోల్పోవడం అత్యంత విషాదకరమని, బాధిత కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నానని అన్నారు. వారికి అన్ని విధాలా అండగా ఉంటామని స్పష్టం చేశారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని బాధిత కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేశారు.

# ఎన్నికలు ఏవైనా విజయం వైసిపిదే..



- డైనమిక్ లీడర్ "వాసుపల్లి" గణేష్ కుమార్
- సత్కరించిన నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు
- వీరేశ్వరపు త్రినాధరావు

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 3:**ఆదర్శనీయమైన నాయకత్వాల లక్షణాలు కలిగిన డేరింగ్ అండ్ డైనమిక్ లీడర్ తమ మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అని దక్షిణ నియోజకవర్గ నాయి బ్రాహ్మణ అధ్యక్షులు వీరేశ్వరపు త్రినాధరావు కొనియాడారులి. వాసుపల్లి చొరవతో నూతనంగా ఎన్నికైన నాయి బ్రాహ్మణ సభ్యులు ఆయనను కలిసి కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాసుపల్లి గణేష్ కుమార్ తమకి సముచిత స్థానం కల్పించారన్నారు. ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని పార్టీ అభివృద్ధికి, అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. దక్షిణ నియోజకవర్గంలో అలుపెరగని పోరాటం చేయడంలో నైనా, పేద ప్రజలకు గుప్త దానాలు చేయడం లో నైనా అతనికి సరిలేరన్నారు. ఇటు ప్రజలను మరోపక్క క్యాడర్ కు అండగా నిలవడంలో వాసుపల్లి గణేష్ కుమార్ ఆదర్శనీయులు అన్నారు. 2029 ఎన్నికల్లో కచ్చితంగా తమ నాయకుడు వాసుపల్లి గణేష్ కుమార్ ను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకుని వైఎస్ఆర్సిపి ని అధికారంలో తీసుకురావడంలో తమ వంతు బాధ్యతగా పనిచేస్తామని తెలిపారు. అనంతరం వాసుపల్లి గణేష్ కుమార్ వారిని అభినందించారు. కష్టపడి పనిచేసే వారికి పార్టీ అన్య విధాల సహాయ సహకారాలు అందిస్తూ ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కల్పించడంలో జగన్మోహన్ రెడ్డి రాజీ పడే ప్రసక్తే లేదన్నారు. ఈసారి ఏ ఎన్నికలైనా విజయం వైసీపీ దేనని వాసుపల్లి ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ, మాజీ కార్పొరేటర్ తోట పద్మావతి, ఆరిపాక పెంటరావు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, వెంపటాపు నూకరాజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కె. వెంకట్రావు రాష్ట్ర కార్యదర్శి, కే సూర్యరావు విశాఖ జిల్లా వైఎస్ఆర్సిపి నాయి బ్రాహ్మణ విభాగం అధ్యక్షులు,
టీ.చిన్న,వన్ టౌన్ ప్రధాన కార్యదర్శి
కే లక్ష్మణరావు,కోశాధికారి
ఎస్ కే శ్రీ రాములు, కళాకారుల అధ్యక్షులు
యు. శ్రీను. టి జగన్, టి.సాయి,ఎస్ రాజు,+ నారాయణరావు, పి శ్రీను,ఎస్ శ్రీను, టి సూరిబాబు,జి శ్రీను, కే బుచ్చిరాజు, జి రమణ,పి గోవిందు,ఆర్ శివ, కే మహేష్,దుర్గారావు భరత్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీ స్కామ్ పై దక్షిణ వైసీపీ సమరభేరి..

- కారకుడైన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలి!
- సిబిఐతో విచారణ చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి డిమాండ్



**పెన్ పవర్ , ఆగస్టు 3:**రాష్ట్రంలో నిరుద్యోగ యువత భవిష్యత్తుతో కూటమి ప్రభుత్వ నేతలు ఆటలాడుతున్నారని డీఎస్సీలో జరిగిన అవకతవకలపై తక్షణమే సీబీఐతో విచారణ జరిపించాలనీ మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ డిమాండ్ చేశారు. బాధ్యత వహించి విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే రాజీనామా చేయాలి" అని డిమాండ్ చేశారు. సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ నాయకత్వంలో సోమవారం టౌన్ హాల్ సమావేశం ఏర్పాట చేసారు ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ జాన్ వెస్లీ ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు.
కార్యక్రమాన్ని ఉద్దేశించి వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ, సంబంధించిన అధికారులకు తగిన శిక్ష పడాలన్నారు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి బాకీలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు, ఈయొక్క సమస్యలపై పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 6 వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు నిరహారదీక్షలు నిర్వహించి,10 వ తేదీన భారీ సంఖ్యలో యువకులు, విద్యార్థులు,నాయకులు,కార్యకర్తలు భారీ ర్యాలీగా నిరసన చేసి కూటమి ప్రభుత్వం వెన్నులో వణుకు పుట్టే విధంగా గొప్పగా విజయవంతం చేయాలన్నారు. దక్షిణ నియోజకవర్గంలో 14 వార్డుల్లో 6వ తేదీ గురువారం 41, 27, 30, 31, 3 2 వార్డులు, 7తేదీ న శుక్రవారం 33, 34, 35, 29 వార్డు లు, అలాగే మిగిలిన 36, 37, 38, 39, 42 వార్డులు జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు రిలే నిరాహార దీక్షలు జరుగుతాయనీ వాసుపల్లి తెలిపారు. ప్రతి వార్డు నుండి 500 మంది కార్యకర్తలు తప్పనిసరిగా హాజరుకావాలనీ, ఈ బాధ్యతను వార్డు ప్రెసిడెంట్లు చూసుకోవాలన్నారు. ఈ సమావేశానికి అన్ని ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు జిల్లా మున్సిపల్ విభాగం ప్రెసిడెంట్ కోడిగుడ్డల పూర్ణిమ శ్రీధర్, తోట పద్మావతి, బిపిన్ జైన్, వార్డు అధ్యక్షులు నీలపు సర్వేశ్వరరెడ్డి, దస్మాంతుల మాణిక్యాల రావు, దొడ్డి బాపు ఆనంద్, పిన్నింట్లో రాజారెడ్డి,ముత్తబత్తుల రమేష్,ఆలుపున కనకరెడ్డి, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, కోడిగుడ్ల శ్రీధర్, మాజీ కార్పొరేటర్ పచ్చిపల్లి రాము, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు,జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అది విష్ణు,స్టేట్ నాయాకులు దశమంతులు చిన్ని,ఈతలపాక విజయభాస్కర్, వేలంగిని రావు, జిల్లా అనుబంధ సంఘాలు ప్రెసిడెంట్లు సనపల రవీంద్ర,వడ్డది దిలీప్, జిల్లా అనుబంధ సంఘాల ఉపాధ్యక్షులు,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు, జిల్లా అనుబంధ సంఘాలు, వార్డ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు,మహిళా నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాష్ట్ర ఒ జిల్లా సీనియర్ నాయకులు, దక్షిణ నియోజకవర్గ నాయకులందరూ హాజరుకావాలని వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపునిచ్చారు

# పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టకరం...!



తల్లిపాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్న ఐసిడిఎస్ సిడిపిఓ దేవమని

**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు: 3 :** పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టకరమని జీరో నుండి రెండు సంవత్సరాల వరకు తప్పనిసరిగా తల్లిపాలు పట్టించాలని సిడిపిఓ దేవమని అన్నారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఓ దేవమని మాట్లాడుతూ...
తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి ఆగస్టు 7 వరకు ప్రపంచవ్యాప్తంగాజరుగుతాయి అని ఆమె తెలిపారు. సోమవారం అంతాడ, బంగారం పేట, రాజేంద్రపాలెం, సురేంద్ర పాలెం అంగన్వాడీ కేంద్రాలు లో సిడిపిఓ దేవమణి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమాన్నినిర్వహించారు. అనంతరం గర్భిణీలు బాలింతలతో సిడిపిఓ మాట్లాడుతూ...
ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం తల్లిపాల ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంచడం మరియు ప్రతి శిశువుకు తల్లిపాలు అందేలా ప్రోత్సహించడం.తల్లిపాల ప్రాముఖ్యత పుట్టిన మొదటి గంటలోపే శిశువుకు తల్లిపాలు ప్రారంభించాలి.మొదటి 6 నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి. నీరు, తేనె లేదా ఇతర ఆహారం అవసరం లేదు.
6 నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించి, 2 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలు కొనసాగించాలి.
తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందిస్తాయి అని వ్యాధి నిరోధక శక్తిని పెంచి, విరేచనాలు, న్యుమోనియా వంటి వ్యాధుల నుంచి రక్షిస్తాయి. తల్లి--బిడ్డ మధ్య ప్రేమ, అనుబంధాన్ని బలోపేతం చేస్తాయి. తల్లి ఆరోగ్యానికి కూడా మేలు చేస్తాయి అని ఆమె తెలిపారు ఈకార్యక్రమంలో సూపర్ వైజర్ కనక మహాలక్ష్మి పాల్గొన్నారు.

## వినతులను సకాలంలో పరిష్కరించాలి. ఎంపీడీవో డేవిడ్ రాజు



**జి.మాడుగుల.పెన్ పవర్.ఆగస్ట్ (3)** ప్రజల నుంచి స్వీకరించిన వినతులను సకాలంలో పరిష్కరించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎంపీడీవో డేవిడ్‌రాజు అధికారులను ఆదేశించారు. మండలంలోని లువ్వాసింగి సచివాలయంలో సోమవారం నిర్వహించిన 'మీకోసం' కార్యక్రమంలో ప్రజల నుంచి వివిధ సమస్యలపై వినతులను స్వీకరించారు.
ఈ సందర్భంగా మొత్తం 79 అర్జీలు అందగా, వాటిలో పంచాయతీరాజ్ శాఖకు 19, అటవీ శాఖకు 22, రెవెన్యూ శాఖకు 10, ఆర్‌డబ్ల్యూఎస్‌కు 4, ఐసీడీఎస్‌కు 4, పింఛన్లకు 4, విద్యాశాఖకు 3, ఎస్‌ఎంఐకు 5, పీఐయూకు 2, వ్యవసాయ, హౌసింగ్, ఆర్‌అండ్‌బీ, విద్యుత్, పోలీస్ శాఖలకు ఒక్కో వినతి అందినట్లు అధికారులు తెలిపారు. ప్రజల సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖలు వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఎంపీడీవో సూచించారు. కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ సభ్యుడికి ఆర్థిక సహాయం..

- రామ్మూర్తి కుటుంబని పరామర్శించిన ఆర్థిక సహాయం అందించిన ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ అరకు యూనిట్.




**అరకులోయ పెన్ పవర్ ఆగస్టు 3:**
ఏపీ డబ్ల్యూ జే ఎఫ్ అరకులోయ ప్రెస్ క్లబ్ అంతగిరి మండల యూనియన్ సభ్యుడు రామ్మూర్తి తల్లి మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి సోమవారం ఆయన స్వగ్రామం కొండిబాలో ఓదార్చి పరామర్శించి సంతాపం తెలిపారు..ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ యూనియన్ ఆధ్వర్యంలో అరకులోయ ప్రెస్ క్లబ్ అధ్యక్షతన వారికి వారి కుటుంబాన్ని
ఓదార్పు పరామర్శ అనంతరం వారికి యూనియన్ తరుపున కొంత ఆర్థిక సహాయం అందించారు. అనారోగ్యంతో బాధపడుతు వారి తల్లి మృతిచెందిన విసయం తెలిసిందే. విషయం తెలుసుకున్న యూనియన్ నాయకులు సంతాపం తెలుపుతూ పరామర్శించి ధైర్యంగా ఉండాలని మేమందరం మివెంటే ఉంటామని ఆయనకు సోమవారం బరోసా కల్పించారు..
యూనియన్ అధ్యక్ష, కార్యదర్శుల ఆధ్వర్యంలో సభ్యులందరూ చందాలు సేకరించి రామ్మూర్తి ఇంటికి వెళ్లి సహాయాన్ని అందజేశామని వారు ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.. యూనియన్ నాయకులు మాట్లాడుతూ కష్టకాలంలో జర్నలిస్టులకు అందరం అండగా ఉంటామని తెలిపారు. రామ్మూర్తి కుటుంబం త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో ఏపిడబ్ల్యూజేఎఫ్ అరకులోయ అంతగిరి మండల యూనియన్ త్రినాథ్,డేవిడ్, సింహాచలం,రామన్న,
సింహాద్రి,నాయుడు,బుజ్జిబాబు, బోస్, కమిటీ సభ్యులు, స్థానిక జర్నలిస్టులు,తదితరులు పాల్గొన్నారు.

# బోడిలింగేశ్వర ఆలయానికి రహదారి సౌకర్యం కల్పించాలి


**ఎన్‌హెచ్ అధికారులకు పెదవలస గ్రామస్తుల విజ్ఞప్తి**

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 3:**పెదవలస గ్రామ పంచాయతీ పరిధిలోని కొండపై వెలసిన ఆదివాసీల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ బోడిలింగేశ్వర స్వామి ఆలయానికి శాశ్వత రహదారి సౌకర్యం కల్పించాలని గ్రామస్తులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు జాతీయ రహదారుల అధికారులను కోరారు.బ్రిటిష్ పాలన కాలం నుంచే చారిత్రక ప్రాధాన్యం కలిగిన ఈ ఆలయం వందేళ్లకు పైగా భక్తుల పూజలందుకుంటోందని గ్రామస్తులు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇంతకాలం గడిచినా ఆలయానికి సరైన రహదారి సౌకర్యం లేకపోవడం విచారకరమన్నారు.మహాశివరాత్రి, కార్తీకమాసం తదితర పర్వదినాల్లో వేలాది మంది భక్తులు ఆలయాన్ని దర్శించుకుంటారని, రహదారి సౌకర్యం లేక భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.

**హైవే నుంచి అనుసంధాన రహదారి నిర్మించాలి**

ప్రస్తుతం జరుగుతున్న ఎన్‌హెచ్-516ఈ జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా హైవే నుంచి నేరుగా బోడిలింగేశ్వర స్వామి ఆలయానికి చేరుకునేలా అనుసంధాన రహదారిని నిర్మించాలని అధికారులను కోరారు. ఆలయానికి వెళ్లే మార్గాన్ని జాతీయ రహదారుల అధికారులకు ప్రత్యక్షంగా చూపించి, రహదారి నిర్మాణం ఆవశ్యకతను వివరించారు. అలాగే గతంలో తొలగించిన శ్రీ శ్రీ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని అదే ప్రాంతంలో పునర్నిర్మించాలని కోరారు. దీనిపై జాతీయ రహదారుల అధికారులు సానుకూలంగా స్పందించినట్లు గ్రామస్తులు తెలిపారు.పెదవలస ప్రజల చిరకాల కోరికను దృష్టిలో ఉంచుకుని ఆలయానికి శాశ్వత రహదారి సౌకర్యం కల్పించి, భక్తుల రాకపోకలకు అనువైన ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను గ్రామస్తులు కోరారు.ఈ కార్యక్రమంలో పెదవలస గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ సప్పుగెడ్డ ఆనంద్, పేసా ఉపాధ్యక్షుడు కంకిపాటి గిరిబాబు, పాడేరు నియోజకవర్గ వైసీపీ యువజన విభాగ అధ్యక్షుడు లమ్మసింగి రమేష్, గ్రామ పంచాయతీ వైసీపీ అధ్యక్షుడు కంకిపాటి శ్రీరాములు, కంకిపాటి శంకర్రావు, టీడీపీ గ్రామ పంచాయతీ అధ్యక్షుడు పంద్ర నూకరాజు, కూటమి నాయకులు ఈశ్వరరావు, రమణ, గ్రామ పెద్దలు కంకిపాటి మల్లుపడాల్, కంకిపాటి కృష్ణమూర్తి, గబులంగి బుజ్జిదొర, గబులంగి జోగిరాజు, యువత ప్రతినిధులు కంకిపాటి కోటిబాబు, కంకిపాటి చిన్ని, సుంకరి సూర్యప్రకాశ్, గ్రామ పొలిటికల్ వింగ్ లీడర్ కంకిపాటి మోహన్‌గాంధీ, జాతీయ రహదారుల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## మొదలైన హెల్త్ క్లినిక్ సెంటర్ భవనాలు




**జి మాడుగుల.పెన్ పవర్ ఆగస్ట్ (3)** మండలంలో వివిధ పంచాయతీలలో అర్ధాంతరంగా నిలిచిపోయిన హెల్త్ క్లినిక్ సెంటర్స్ భవన నిర్మాణ పనులు ప్రక్రియ మొదలయిందని పంచాయతీరాజ్ డిఈ ఎస్ మాణిక్యం తెలిపారు. సింగర్భ పంచాయతీలో జరుగుతున్న హెల్త్ క్లినిక్ సెంటర్ స్లాబ్ పనులను పరిశీలించిన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ జి.మాడుగుల మండలంలో కోరాపల్లి , నుర్మతి, సింగర్భ, తదితర పంచాయతీలలో హెల్త్ క్లినిక్ సెంటర్లలో జరుగుతున్నపనులను పర్యవేక్షించడం జరిగిందని, వివిధ పంచాయితీలో అర్ధాంతరంగా నిలిచిపోయిన హెల్త్ క్లినిక్ సెంటర్స్ కు, ఎన్ హెచ్ ఎం
గ్రాంటుతో నిధులు మంజూరూ అయ్యాయని. అర్ధాంతరంగా మధ్యలో నిలిచిపోయిన (వెల్ నెస్ సెంటర్స్)

హెల్త్ క్లినిక్ సెంటర్లు పనులు ప్రారంభించడం జరిగిందని ఇప్పటికే కోరపల్లి .సింగర్భ , నుర్మతి, తదితర పంచాయతీలలో గల హెల్త్ క్లినిక్ సెంటర్స్ పనులు ప్రారంభమయ్యాయని, అనతి కాలంలోనే పనులను పూర్తి చేసి ప్రతి పంచాయతీలో ఒక హెల్త్ క్లినిక్ సెంటర్ ను త్వరలో ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలియజేశారు.

## "గింజర్తి "ఎంపీపీ పాఠశాలలో "ఐదో తరగతి" వరకు కొనసాగించాలి...!

- ఎంఈఓ కార్యాలయం ఎదుట విద్యార్థులు, తల్లిదండ్రులు, ఆందోళన
- అధికారులు స్పందించేంతవరకు ఆందోళన చేపడుతాం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 3 :**మండలంలో గింజర్తి ఎంపీపీ పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 5 వరకు విద్యార్థులు చదువులు కొనసాగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని విద్యార్థులు తల్లిదండ్రులు ఆందోళన చేపట్టారు. మండల కేంద్రమైన కొయ్యూరు ఎంఈఓ కార్యాలయం ఎదుట సోమవారం టెంట్ వేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తల్లిదండ్రులు మాట్లాడుతూ... తమ గ్రామంలో గతంలో ఒకటి నుండి 5వ తరగతి వరకు క్లాసులు జరిగేవని కానీ 3,4,5, తరగతులను అధికారులు అర్ధాంతంగా తొలగించడంతో తమ పిల్లలు చదువులకు అర్ధాంతరంగా దూరమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దూర ప్రాంతానికి చిన్న పిల్లల్ని పంపించలేక పోవడంతో తమ పిల్లలు భవిష్యత్తు చదువు విషయంలో అంధకారం నెలకొంది అన్నారు . విద్యాశాఖ ఉన్నత స్థాయి అధికారులు ఈ సంఘటనపై వెంటనే స్పందించి గింజర్తీ ఎంపీపీ పాఠశాలలో 5వ తరగతి వరకు యధావిధిగా క్లాసులు జరిగే విధంగా చర్యలు చేపట్టాలని లేకుంటే సమస్య పరిష్కరించే వరకు నిరసన దీక్ష చేపడతామని తల్లిదండ్రులు, విద్యార్థులు, హెచ్చరించారు.

శాంతియుతంగా నిరసన దీక్ష చేపట్టాలి:
మంప ఎస్సై శ్రీనివాసరావు తల్లిదండ్రులకు హితబోధ...

గింజర్తి ఎంపీపీ పాఠశాల కోసం టెంట్ వేసిశాంతియుత నిరసన చేపట్టిన తల్లిదండ్రులకు ఎటువంటి అల్లర్లు చేయకుండా శాంతియుత నిరసన చేపట్టాలని మంప ఎస్సై సిదరి శ్రీనివాస్ తెలిపారు. ఏటువంటి అల్లర్లు చేసిన తగిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తల్లిదండ్రులకు హెచ్చరించారు ఏటువంటి అల్లర్లు జరగకుండా శాంతియుత నిరసన చేపట్టాలని, వారికితగిన బందోబస్తు ఏర్పాటు చేశారు.

# టెట్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి




**జిల్లా ఇన్‌చార్జి విద్యాధరి**

**విశాఖ దక్షిణం పెన్ పవర్,జూలై 03 :**ఆగస్టు 5 నుంచి 16 వరకు నిర్వహించనున్న ఏపీ టెట్--2026 పరీక్షలను ఎలాంటి లోపాలకు తావులేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి అధికారులను ఆదేశించారు.
సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు.జిల్లాలోని ఎనిమిది పరీక్షా కేంద్రాల్లో మొత్తం 21,522 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. పరీక్షలు ప్రతిరోజూ రెండు సెషన్లలో ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని, హాల్‌టికెట్‌లోని సూచనలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.
ప్రత్యేక అవసరాలు ఉన్న అభ్యర్థుల కోసం జిల్లాలో 100 మంది స్క్రైబ్‌లను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వారికి అవసరమైన సౌకర్యాలు పరీక్షా కేంద్రాల్లో అందు బాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేయాలని, కేంద్రాల పరిసరాల్లో సెక్షన్--144 అమలు చేసి ప్రశాంత వాతావరణం కల్పించాలని పోలీసు శాఖకు సూచిం చారు. అభ్యర్థుల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పరీక్ష సమయాలకు అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపాలని ఏపీఎస్ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ఏపీఈపీడీసీఎల్ చర్యలు తీసుకోవాలని, ప్రతి కేంద్రంలో వైద్య సిబ్బంది, ప్రాథమిక చికిత్సా సామగ్రి సిద్ధంగా ఉంచాలని వైద్య ఆరోగ్య శాఖకు సూచించారు.
ఈ సమావేశంలో డీఆర్వో ఎం. విశ్వేశ్వరనాయుడు, డీఈవో ఎన్. ప్రేమ్‌కుమార్, ఆర్ఐఓ మురళీధరన్‌తో పాటు పోలీసు, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ లో పిర్యాదులు సత్వర పరిష్కారానికి చర్యలు.

**డి ఎల్ పి ఓ కుమార్ ఆదేశాలు.**



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు 3:** మండల పరిధిలో ప్రజల నుంచి వస్తున్న వినతులపై సమీక్షా చేసి వాటిని సత్వర పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని డివిజన్ పంచాయితీ అధికారి పి ఎస్ కుమార్ ఆదేశించారు. కొయ్యూరు మండలం అంతాడ సచివాలయంలో సోమవారం ప్రత్యేక అధికారి కుమార్, మండల ఇంజినీరింగ్ అధికారి రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ప్రసాదరావు ఆధ్వర్యంలో గ్రీవెన్స్ పీజీఆర్ఎస్ సమావేశాన్ని నిర్వహించారు.ఈ వేదికలో రెవెన్యూ శాఖ కు 8, పి ఆర్ కు 2, ఆర్ డబ్ల్యూ ఎస్ కు 5, ఐసిడిఎస్ కు 2 హెల్త్ డిపార్ట్మెంట్ కు 1 అగ్రికల్చర్ కు3 ప్రజల నుంచి పిర్యాదులు అందినట్టు డి ఎల్ పి ఓ కుమార్ తెలిపారు. వీటిపై ఏ విధంగా పరిష్కారం అయ్యేటట్లు చూడాలో ఆయా శాఖల అధికారులకు తెలిపి వీటిపై సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ గ్రీవెన్స్ లో మండల ఇంజినీరింగ్ అధికారి రామకృష్ణ, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ ప్రసాదరావు, ట్రైబల్ వెల్ఫేర్ జె ఈ ఈ శ్రీవిద్య, పిఐయు జె ఈ ఈ సత్యకిరణ్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేపగుంటలో రిలే నిరాహార దీక్షకు ఏర్పాట్లు



- పరిశీలించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు అదీప్‌రాజ్
- పెందుర్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపు

**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 3 :** వేపగుంటలో ఈ నెల 6వ తేదీ గురువారం నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షకు సంబంధించిన ఏర్పాట్లను పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడు, సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా దీక్షా కార్యక్రమం నిర్వహించే ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, నాయకులు, కార్యకర్తలతో ఏర్పాట్లపై చర్చించారు. దీక్షకు హాజరయ్యే పార్టీ శ్రేణులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం అదీప్‌రాజ్ మాట్లాడుతూ, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. పెందుర్తి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై దీక్షకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. రిలే నిరాహార దీక్షకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీ నాయకులు ఇప్పటికే ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏడు రైతు బజార్లలో బియ్యం విక్రయ కేంద్రాలు

**జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గొబ్బిళ్ల విద్యాధరి**



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూలై 03 :**ప్రజలకు నాణ్యమైన బియ్యాన్ని అందుబాటు ధరల్లో అందించేందుకు జిల్లాలోని రైతు బజార్లలో ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి కలెక్ట ర్ గొబ్బిళ్ల విద్యాధరి తెలిపారు. సీతమ్మధార రైతు బజార్‌లో సోమవారం స్టీమ్ రైస్, రా రైస్ విక్రయ కేంద్రాన్ని స్థానిక ఎమ్మె ల్యే విష్ణుకుమార్ రాజుతో కలిసి ఆమె ప్రారంభించారు.
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పౌరసరఫరాల శాఖ ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ చెప్పా రు. తొలి దశలో జిల్లాలోని ఏడు రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలు ఇప్పటికే ఉచితంగా అందుతున్న బియ్యంతో పాటు అదనంగా నెలకు 10 కిలోల బియ్యాన్ని మార్కెట్ ధర కంటే తక్కువ ధరకే కొనుగోలు చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు వివరించారు. ప్రజలపై ధరల భారం తగ్గించి నాణ్యమైన ఆహార ధాన్యాలను అందుబాటులో ఉంచడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.
ఈ సందర్భంగా బియ్యం విక్రయాల విధానం, ధరలు, నిల్వలు, పంపిణీ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి అధికారుల కు పలు సూచనలు చేశారు. రైతు బజార్‌కు వచ్చే వినియోగ దారులు ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు.
ఇదిలా ఉండగా, గాజువాక రైతు బజార్‌లో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, ఎంవీపీ రైతు బజార్‌లో ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రత్యేక బియ్యం విక్రయ కేంద్రాలను ప్రారం భించారు. కార్యక్రమాల్లో జిల్లా పౌరసరఫరాల అధికారి భాస్కరరావు, సహాయ పౌరసరఫరాల అధికారి కల్యాణి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారుద

## అభివృద్ధి, సంక్షేమం, కూటమి ప్రభుత్వం తోనే సాధ్యం...!

**టిడిపి పార్టీ మండల అధ్యక్షులు కాకూరి చంద్రావు**



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగస్టు: 3:**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతోనే సంక్షేమం సాధ్యపడుతుందని మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు కాకురి చంద్రరావు అన్నారు. కొయ్యూరు మండలం కొమ్మిక పంచాయితీ బొర్రంపేట లో పార్టీ అధ్యక్షులు చంద్రరావు ఆధ్వర్యంలో మాజీ జడ్పీటీసీ శ్రీరామూర్తి, లోతా భీమరాజు, మాజీ ఎంపీటీసీ శివరామరాజు, శ్యామల వరలక్ష్మి ఆధ్వర్యంలో టీడీపీ ప్రభుత్వ రెండేళ్ల పాలన పై ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా మారుమూల ప్రాంతాల్లో టీడీపీ పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన ఆధరణ లభిస్తున్నట్టు తెలిపారు. ప్రచారం అనంతరం అధ్యక్షులు చంద్రరావు మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడంలోనూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలకు మరింత చెరువ అయ్యినట్టు ఆయన అన్నారు. మారుమూల గ్రామాల్లో సైతం సి సి రోడ్లు నిర్మించి అందుకున్న ఘనత టీడీపీ పాలనలో కనిపిస్తుందని అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు మరింత ఆదరణతో టీడీపీ పార్టీనీ ఎన్నుకోవాలని అధ్యక్షులు చంద్రరావు అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కిముడు శ్రీరాములు,సన్యాసిరావు, సురబోయిన చిన్నిబాబు,స్వామినాయుడు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్ స్కిల్‌ఫోర్జ్ క్లబ్ ప్రారంభం -- సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి

**కూర్మాన పాలెం:పెన్ పవర్,ఆగస్టు 03**
దువ్వాడలోని విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ -- డేటా సైన్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సాంకేతిక నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు స్కిల్‌ఫోర్జ్ క్లబ్ ను ఘనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం విశ్వేశ్వరయ్య హాల్ లో విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. విద్యార్థులు తమ విద్యతో పాటు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకునే వేదికగా ఈ క్లబ్ పనిచేయనుంది.
స్కిల్‌ఫోర్జ్ క్లబ్ ద్వారా సాంకేతిక వర్క్‌షాపులు, కోడింగ్ పోటీలు, హ్యాకథాన్‌లు, పరిశ్రమ నిపుణులతో పరస్పర చర్చలు, పరిశోధనా కార్యక్రమాలు, వాస్తవ ప్రాజెక్టులు, మెంటర్‌షిప్ కార్యక్రమాలు, పీర్ లెర్నింగ్ కార్యకలాపాలు వంటి అనేక వినూత్న కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థులు తమ సాంకేతిక పరిజ్ఞానాన్నిమెరుగుపరుచుకోవడంతో పాటు సమస్యల పరిష్కార నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, జట్టుగా పనిచేసే సామర్థ్యాలను అభివృద్ధి చేసుకునే అవకాశాన్ని పొందనున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు మాట్లాడుతూ, విద్యార్థులు సాంకేతిక క్లబ్‌లలో చురుకుగా పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం, సృజనాత్మకత,ఆవిష్కరణాత్మక దృక్పథం పెంపొందించుకోవచ్చని,




పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలనుఅలవర్చుకుని భవిష్యత్తులో ఉత్తమ సాంకేతిక నిపుణులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఫ్యాకల్టీ కోఆర్డినేటర్ చి. మోహన్ సమర్థవంతంగా సమన్వయం చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు క్లబ్ కార్యకలాపాలను విజయవంతంగా నిర్వహించి, దీనిని సాంకేతిక విజ్ఞానం, ఆవిష్కరణలు, పరిశోధనలకు కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు.
ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. జె. సుధాకర్, రెక్టర్ డా. వి. మధుసూదనరావు, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ -- డేటా సైన్స్ విభాగాధిపతి డా. వై. సాలిని స్కిల్‌ఫోర్జ్ క్లబ్ ప్రారంభాన్ని అభినందిస్తూ, ఈ క్లబ్ విద్యార్థుల్లో సాంకేతిక ప్రతిభను వెలికితీసి, ఆవిష్కరణలకు ప్రోత్సాహం అందించి, పరిశ్రమ అవసరాలకు అనుగుణమైన నైపుణ్యాలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు క్లబ్ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుకుగా పాల్గొని తమ సాంకేతిక నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకుని, భవిష్యత్‌లో సమాజానికి ఉపయోగపడే ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

## రైతు బజార్ లో రైస్ స్పెషల్ కౌంటర్ ప్రారంభించిన పల్లా



**గాజువాక :పెన్ పవర్,ఆగస్టు03** జివియంసి 66 వార్డులో సుధా హోటల్ పక్కన ఉన్న మహిళా రైతు బజార్ నందు రైస్ స్పెషల్ కౌంటర్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాజువాక శాసనసభ్యుడు పల్లా శ్రీనివాస్ పాల్గొన్నారు. ప్రతి రైతు బజార్ కూడా పేదవాడికి మధ్యతరగతి కుటుంబీకులకు అందుబాటులో ఉండాలని స్పెషల్ రైస్ కౌంటర్ ని ముఖ్యమంత్రి ,పౌర సరఫ రాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మార్కెట్ ధర కన్నా పది రూపాయల తక్కువకి మహిళా రైతు బజార్ నందు రా రైస్, స్టీమ్ రైస్ 50 నుండి 52 రూపాయలకు అమ్మడం జరుగుతుందని, గాజువాక లో ఉన్న వినియోగదారులు అందరు ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, కూటమి ప్రభుత్వం ధరలు నియంత్రణలో ఉంచాలని కోరుకుంటుందని ప్రతి ఒక్కరు కూడా అందుబాటులో ఉండే మహిళా రైతు లో రా రైస్, స్టీమ్ రైస్ కొనుక్కోవాలని పల్లా కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సివిల్ సప్లై డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాసరావు , 66 వార్డ్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ మాజీ కార్పొరేటర్ మహమ్మద్ రఫీ , 66వ జనసేన అధ్యక్షుడు పోలారవుతూ వెంకటరమణ, జాయింట్ డైరెక్టర్ మార్కెటింగ్ సుధాకర్, రైతు బజార్ ఎస్టేట్ ఆఫీసర్ వరలక్ష్మి, అటెండర్ మనీ, 66 వ వార్డు ప్రధాన కార్యదర్శి ఎండి ముర్తజ, 73 వ వార్డు క్లస్టర్ ఇంచార్జ్ బలగం బాలు నాయుడు ,కూటమి నాయకుడు అన్సర్ వల్లి గణేష్ రెడ్డి, అన్వర్, గాజువాక వర్తక సంఘం సభ్యులు పచ్చిపులుసు విశ్వేశ్వరరావు, చైతన్య, ప్రకాష్, సత్యలక్ష్మి, ప్రమిదల విశ్వేశ్వరరావు మరియు కూటమి నాయకులు స్థానిక ప్రజలు వినియోగదారులు పాల్గొన్నారు.

## తూర్పు నియోజకవర్గం టౌన్ హాల్ సమావేశంలో పాల్గొన్న వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు తూర్పు నియోజకవర్గం పరిశీలకులు పేడాడ రమణికుమారి

కూటమి ప్రభుత్వం డిఎస్సీ స్కామ్ పై ఉద్యమబాట...



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్, విశాఖపట్నం, ఆగస్టు 3 :**
సీతమ్మధార,తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో,సమన్వయకర్త గౌరవ మొల్లి అప్పారావు గారు నాయకత్వంలో టౌన్ హాల్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యురాలు,రాష్ట్ర మహిళ విభాగం అధ్యక్షురాలు శ్రీమతి వరుదు కళ్యాణి గారు,రాష్ట్ర విధార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ ద్రోణంరాజు శ్రీవాత్సవ్ గారు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు పల్లా దుర్గారావు,కోరుకొండ వెంకట స్వాతి దాసు,మాజీ కార్పొరేటర్లు మొల్లి లక్ష్మి,అక్కరమాని రోహిణి,సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్,రాష్ట్ర మత్స్యకార విభాగం అధ్యక్షులు పేర్ల విజయచందర్,రాష్ట్ర ఎస్సీ విభాగం అధికార ప్రతినిధి అల్లంపల్లి రాజబాబు,రాష్ట్ర బిసి విభాగం ఉపాధ్యక్షులు కంట్రెడ్డి రామన్న పాత్రుడు,రాష్ట్ర ఎస్సీ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్,జిల్లా ప్రధాన కార్యదర్శి మువ్వల సురేష్,జిల్లా కార్యదర్శి ఉమ్మిడి దాసు,రాష్ట్ర గ్రీవెన్స్ విభాగం ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి,రాష్ట్ర చేనేత విభాగం ప్రధాన కార్యదర్శి వానపల్లి ఈశ్వరరావు,రాష్ట్ర బిసి విభాగం ప్రధాన కార్యదర్శి పీతల మహేష్,రాష్ట్ర వాలంటరీ విభాగం ప్రధాన కార్యదర్శి పులగం శ్రీనివాసరెడ్డి,రాష్ట్ర సోషల్ మీడియా విభాగం కార్యదర్శి బెవరా జగదీశ్,రాష్ట్ర ఎస్సీ విభాగం కార్యదర్శి సవల వెంకట్,జిల్లా యాదవ విభాగం అధ్యక్షుడు యడ్ల వేణుగోపాలకృష్ణ,తూర్పు విద్యార్థి,యువజన విభాగం అధ్యక్షుడు పిలక తరుణ్ రెడ్డి,కాగితాల రవికిరణ్ రెడ్డి,వివిధ విభాగాల జిల్లా అధ్యక్షులు బోణి శివరామకృష్ణ,వాసుపల్లి యల్లాజీ,బోండా ఉమామహేశ్వరరావు,పీలా ప్రేమ్ కిరణ్,వార్డు అధ్యక్షులు పీతల గోవింద్,నీరజ్ కుమార్,పతివాడ కనకరాజు,మొల్లి హేమంత్,సత్యాల వెంకట్,కణితి మరియదాసు,చొల్లంగి నాగేశ్వరరావు,పలికిల నీలారెడ్డి,ఉమ్మిడి కళ్యాణ్,యనమరెడ్డి కుమార్ రెడ్డి,మధుపాడ రవి,బూస రమణరెడ్డి,రాపాక శ్రీనివాసరావు,సూరాడ వెంకటలక్ష్మి,సీనియర్ నాయకులు బోర కుమార్ రెడ్డి,కందిమల్ల రాజశేఖర్,జీరు రవికుమార్ రెడ్డి,పతివాడ వెంకటలక్ష్మి,ఇప్పిలి పార్వతి,పిల్లా సత్యవతి,కొయ్య శశికళ,అర్జీ వెంకటలక్ష్మి,గరికిన ధనలక్ష్మి,వంకర శశికళ,సంధ్య,శిరీష,కుసుమ,జ్యోతి,విమల,కొండమ్మ,తూర్పు వివిధ విభాగాల అధ్యక్షులు మెట్ట సూర్యనారాయణ,ఎం.డి మక్బూల్,నగిరెడ్ల పోలిరెడ్డి,సంపంగి సురేష్,కోన కామేష్,బేతా దుర్గారావు,పిలక మధుసూదన్ రెడ్డి,సూరిశెట్టి రావాలు,మీసాలప్రదీప్,ప్రసంగి వాసు,పల్లా శ్రీనివాస్,బొట్ట శివ,వాసుపల్లి పరదేశి,వేములవలస అప్పారావు,కన్నేటి సుబ్బారెడ్డి,మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## గన్నవరం లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ....

- తల్లులకు అవగాహన కార్యక్రమం....
- అంగన్వాడి సూపర్వైజర్ కే.విజయ్ కుమారి...




**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 3):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గన్నవరం-3 అంగన్వాడీ కేంద్రంలో సోమవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు,బాలింతలు మరియు చిన్నారుల తల్లులను సమావేశపరిచి తల్లిపాల ప్రాముఖ్యత,శిశువుల ఆరోగ్య పరిరక్షణలో తల్లిపాల పాత్రపై విస్తృతంగా అవగాహన కల్పించారు. జననం అనంతరం మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు ఇవ్వడం ఎంతో అవసరమని, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల చిన్నారులకు సంపూర్ణ పోషకాహారం అందడంతో పాటు రోగనిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. అనంతరం రెండు సంవత్సరాల వరకు అనుబంధ ఆహారంతో పాటు తల్లిపాలు కొనసాగించడం వల్ల పిల్లల శారీరక,మానసిక ఎదుగుదలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా తల్లిపాలపై ఉన్న అపోహలను తొలగిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి తోడ్పడాలని సూచించారు. కార్యక్రమంలో తల్లులు ఆసక్తిగా పాల్గొని పలు సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## చంద్రబాబు నిర్ణయం తో ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువతకి అన్యాయం.

- భీశెట్టి బాబ్జి
- రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల ఆవేదన!!



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం ఆగస్టు 3 :**రైల్వే రిక్రూట్మెంట్ బోర్డు(ఆర్.ఆర్.బి) ని అమరావతిలో ఏర్పాటు చెయ్యాలని కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాయడం వలన ఉత్తరాంధ్ర లోని నిరుద్యోగ యువతకి తీరని అన్యాయం జరుగుతుందని ఏపీ లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి అన్నారు. లోక్ సత్తా విశాఖ నగరశాఖ అధ్యక్షుడు ఎమ్. ఎస్.ఎన్.మూర్తి అధ్యక్షతన సోమవారం ద్వారకానగర్ పబ్లిక్ లైబ్రరీ లో జరిగిన రౌండ్ టేబిల్ సమావేశంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న భీశెట్టి బాబ్జి మాట్లాడుతూ రైల్వే జోన్ విశాఖపట్నంలో ఉంటే రైల్వే రిక్రూట్మెంట్ బోర్డుని అమరావతిలో ఏర్పాటు చెయ్యాలని చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని ఎలా కోరుతారని రైల్వే జోన్ ఉన్నచోటే బోర్డు ఉంటుందని చంద్రబాబు కి తెలియదా అని ప్రశ్నించారు, ఉత్తరాంధ్ర నిరుద్యోగ యువత కి అన్యాయం జరగ కూడదని లోక్ సత్తా విశాఖ నగర శాఖ ఆధ్వర్యంలో అన్ని ప్రజాసంఘాలతో రౌండ్ టేబిల్ సమావేశం ఏర్పాటు చేసిందని ప్రజా సంఘాలు రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వం పై వత్తిడి తేవాలని భీశెట్టి అన్నారు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు జె వి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని లోక్ సత్తా ప్రతి పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు ప్రముఖ న్యాయవాది నర్రా లోకనాథరావు మాట్లాడుతూ చంద్రబాబు రాసిన లేఖతో ఉత్తరాంధ్ర యువత మండి పడుతున్నారని ముఖ్యమంత్రి వెంటనే తన ప్రకటన వెనక్కి తీసుకోవాలని కోరారు. ఉత్తరాంధ్ర ఫ్యాఫ్ అధ్యక్షురాలు డాక్టర్ సుగునేశ్వరి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డుని విశాఖలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సీనియర్ పాత్రికేయుడు శివశంకర్ మాట్లాడుతూ చంద్రబాబు లేఖ రాయడాన్ని తప్పు పట్టారు,ఈ సమావేశంలో ప్రజా సంఘాల ప్రతినిధులు వడ్డాది ప్రకాష్, వేగి శ్రీనివాస్, సిపిఐ నాయకుడు మరుపిళ్ల పైడిరాజు, తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్. మళ్ళ కుమార్, సన్యాసి రావు, గాయకుడు దేవిశ్రీ, గిరిజన నాయకుడు విశ్వేశ్వర్రావు, మాజీ కార్పొటర్ ఆనందరావు, గొట్టాపు సుదీర్, మాజీ నేవి అధికారి రొంగలి ఎర్నయుడు,ఏయూ విద్యార్థి నాయకుడు రమణమూర్తి, ఉమ్మిడి గణేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా జట్టుకు నాతవరం విద్యార్థిని ఎంపిక...

రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు హేమమృత అర్హత....

**నాతవరం, పెన్ పవర్ (ఆగస్టు 3):** ఉమ్మడి విశాఖపట్నం జిల్లా బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కమ్ రాష్ట్ర స్థాయి ఎంపికల పోటీలు ఆదివారం పీఎం. పాలెం వేదికగా ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో నాతవరం మండలానికి చెందిన శాంతినికేతన్ స్కూల్ విద్యార్థిని ఎల్. హేమమృత అద్భుత ప్రతిభ కనబర్చి జిల్లా జట్టుకు ఎంపిక కావడం విశేషం. పోటీల్లో అత్యుత్తమ ఆటతీరుతో ఆకట్టుకున్న హేమమృత, సెప్టెంబర్ రెండో వారంలో ప్రకాశం జిల్లా మార్కాపురంలో జరగనున్న సబ్ జూనియర్ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకుంది. ఈ సందర్భంగా సోమవారం పాఠశాల ప్రిన్సిపాల్ పి.నూకరాజు,పీఈటీ పి. స్వామి నాయుడు హేమమృతను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా, పాఠశాలతో పాటు నాతవరం మండలానికి మంచి



పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. హేమమృత రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## జివిఎంసి "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" లో 85 వినతులు.

జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ, డి.వి. రమణమూర్తి



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 03:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (ప్రా+సా) కార్యక్రమంలో జీవీఎంసీ లో అన్ని విభాగాలకు కలిపి 85 వినతులు వచ్చాయని జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్ ఎస్ వర్మ,డి.వి. రమణమూర్తి పేర్కొన్నారు. సోమవారం వారు జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాల మేరకు వారు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 85 అర్జీలు / ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా భీమిలి జోన్ కు 02, మధురవాడ జోన్ కు 08, ఈస్ట్ జోన్ కు 15, వెస్ట్ జోన్ కు 06, నార్త్ జోనుకు 09, సౌత్ జోన్ కు 12, పెందుర్తి జోన్ కు 08, అగనంపూడి జోన్ కు 01, గాజువాక జోన్ కు 10, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 14 ఫిర్యాదులు అందాయని తెలిపారు. జోనల్ అడ్మినిస్ట్రేషన్ కు 02, జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ ఉ అకౌంట్సు విభాగమునకు 05, రెవెన్యూ విభాగమునకు 08, ప్రజారోగ్య విభాగమునకు 05, పట్టణ ప్రణాళిక విభాగమునకు 43, ఇంజినీరింగు విభాగమునకు 16, డిడిహెచ్ విభాగమునకు 04, యుసిడి విభాగమునకు 02 కలిపి మొత్తంగా 85 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.
ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ ఫిర్యాదులను అదే రోజు జోనల్ స్థాయి అధికారులు వెంటనే పరిశీలిస్తూ, సంబంధిత ఫిర్యాదు దారులతో సంప్రదించి నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ అదే రోజు చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి జోనల్ కమీషనర్లను, అధికారులను అదరపు కమిషనర్లు ఆదేశించారు.
పురమిత్ర, ప్రా+సాలో నమోదైన పిర్యాదులను కూడా అధికంగా పెండింగ్ లో ఉన్నాయని వాటిని పరిశీలించాలన్నారు. జోనల్ కమీషనర్ లు, జోనల్ అధికారులు నిత్యం మధ్యాహ్నం 3 నుండి 5 వరకు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ (అమృత్) డి.విజయ భారతి, అదనపు కమిషనర్ పి.నల్లనయ్య, ప్రధాన ఇంజనీర్ పి.వి.వి.సత్యనారాయణ రాజు, డి సి ఆర్ ఎస్.శ్రీనివాసరావు, సీసీపీ ఏ.ప్రభాకరరావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ.ఎన్.వి నరేష్ కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్ (యు సి డి) బి.వి.రమణ, ఎగ్జామినర్ ఆఫ్ ఎకౌంట్స్ సి.వాసుదేవ రెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్లు, సిటీ వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ కుమార్, యుసిడి పి.ఓ - పి.ప్రసన్న వాణి, డిపిఒ లు జి.నాగార్జునరావు, శాంత కుమారి, డిసిపి లు, ఎసిపి లు, బయాలజిస్ట్ సాంబమూర్తి, స్టాటిస్టికల్ అధికారి పి డి వి ప్రసాద్, డిడిహెచ్ వాసుకి, ఎకౌంట్స్ ఆఫీసర్ నారాయణరావు అన్ని విభాగాల సూపరింటెండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం....

- కోండ్రు మరిడయ్య.....
- 73వ బూత్‌లో డోర్ టు డోర్ ప్రచారం 72.83 శాతం పూర్తి......



**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 3):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం గునుపూడి గ్రామంలోని 73వ బూత్ పరిధిలో సోమవారం ఉదయం నిర్వహించిన డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించినట్లు ఏపీ స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్, 73వ బూత్ కన్వీనర్ కోండ్రు మరిడయ్య తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి బూత్ పరిధిలో టీడీపీ కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రజలతో కలిసి కరపత్రాల ఫోటోలను మై టీడీపీ యాప్‌లో అప్లోడ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కోండ్రు మరిడయ్య మాట్లాడుతూ, 73వ బూత్‌లో డోర్ టు డోర్ ప్రచారం ఇప్పటికే 72.83 శాతం పూర్తైందని, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రచారం సందర్భంగా ప్రజలు ప్రధానంగా కొత్త పింఛన్లు, గృహ నిర్మాణ పథకం (హౌసింగ్), అలాగే 18 సంవత్సరాలు పూర్తి చేసిన మహిళలకు రూ.18 వేల ఆర్థిక సాయం ఎప్పుడు అందజేస్తారనే అంశాలపై ప్రశ్నిస్తున్నారని చెప్పారు. ప్రజలు లేవనెత్తిన అన్ని సమస్యలు, సూచనలను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కోండ్రు మరిడయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మహిళా కార్యకర్తలు, కేఎస్ఎస్ (ఖూా) టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

## సామాజిక అసమానతలు ఉన్నంతకాలం రిజర్వేషన్లు ఉండాల్సిందే

-రౌండ్ టేబుల్ సమావేశంలో పలు సంఘాల నేతలు



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 3:**
సామాజిక అసమానతలు ఉన్నంతకాలం రిజర్వేషన్లు ఉండాల్సిందేనని పలు దళిత, బహుజన సంఘాల నేతలు అన్నారు. నగరంలోని ద్వారకా నగర్ పౌర గ్రంథాలయంలో సోమవారం నవయానం బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'రిజర్వేషన్లకు కాలం చెల్లిందా ?'అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. సంఘం ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా భీమ్ సేన వార్ గౌరవాధ్యక్షుడు ఎస్సార్ వేమన అధ్యక్షత వహించారు. భారత దేశంలో వేల సంవత్సరాలుగా కులం , మతం పేరుతో అసమానతలు కొనసాగుతున్నాయన్నారు. సామాజిక హోదా, సంపద , రాజ్యాధికారం ఆధిపత్య కులాలకే పరిమితమైనయని తెలిపారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనారిటీ వర్గాలు అణచివేతకు గురవుతున్నారన్నారు. రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ కులపరమైన అణిచివేత కొనసాగుతూనే ఉంది. ఆయా వర్గాల్లో అభివృద్ధి అంతంత మాత్రమేనన్నారు. భారత రాజ్యాంగం అంటరానితనాన్ని నిషేధించి సమానత్వాన్ని గ్యారెంటీ చేసినప్పటికీ ఆ హక్కు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు కావటం లేదన్నారు. దళితులపై హత్యాకాండలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు, సంస్థలను చాలా వేగంగా ప్రైవేటీకరిస్తున్నారని ప్రైవేటీకరించడం అంటే రిజర్వేషన్లు తొలగించడమే అన్నారు. ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని ,ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. మనువాద పాలకులు రిజర్వేషన్లను ఎత్తివేయాలని చూస్తున్నారని దేశంలో రిజర్వేషన్లు హఠావో పేరుతో అలజడి సృష్టించడానికి కుట్రలు జరుగుతున్నాయన్నారు . ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఎన్.ఏ.డి పాల్, ధర్మారావు, జి. ఉమామహేశ్వరరావు, గుడివాడ అప్పారావు, ఓంకార్, రవికుమార్, సుధాకర్, వై బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాస్కో ప్రభుత్వంతో జీవీఎంసీ చారిత్రాత్మక సహకార ఒప్పందం.




**ఆధునిక పట్టణ రవాణా, డిజిటల్ ఆవిష్కరణలు, పారిశ్రామిక అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యం.**

**విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (ఎజు=) అభివృద్ధిని మరింత బలోపేతం చేసే మరో కీలక అడుగు.**

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్.**

**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 3:**గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) మరియు రష్యా సమాఖ్యలోని మాస్కో ప్రభుత్వం మధ్య కుదిరిన చారిత్రాత్మక మెమోరాండం ఆఫ్ కోఆపరేషన్ (వీశీజ) విశాఖపట్నాన్ని ప్రపంచస్థాయి పోటీతత్వం కలిగిన, స్మార్ట్, సుస్థిర నగరంగా తీర్చిదిద్దే దిశగా ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు.

సోమవారం ఆయన విడుదల చేసిన ఒక పత్రికా ప్రకటనలో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, మార్గదర్శకత్వంలో కుదిరిన ఈ అంతర్జాతీయ భాగస్వామ్యం ద్వారా సుస్థిర పట్టణ రవాణా, డిజిటల్ ఆవిష్కరణలు, స్మార్ట్ మొబిలిటీ, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, పారిశ్రామిక సహకారం వంటి రంగాల్లో ప్రపంచస్థాయి ఉత్తమ విధానాలను విశాఖపట్నంలో అమలు చేసే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ భాగస్వామ్యం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (ఎజు=) ఆంధ్రప్రదేశ్‌లో ఆర్థికాభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా మరింత అభివృద్ధి చెందేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, మాస్కోలో నిర్వహించిన 5వ ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్ట్ సమ్మిట్ సందర్భంగా తాను, మాస్కో డిప్యూటీ మేయర్ మరియు రవాణా, రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధి శాఖాధిపతి శ్రీ మక్సిమ్ లిక్సుటోవ్ ఈ సహకార ఒప్పందంపై సంతకాలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్ పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

సహకారం అందనున్న ప్రధాన రంగాలు (ూతీఒఎం శీట జశీశీజూవతీఫ్‌ఱశీఅ)

1. పట్టణ రవాణా అభివృద్ధి (ఖతీఒఱఅ ఎతీఱఅంజూశీతీ ఱవజవశ్రీశీజూఎవత్)

ఈ భాగస్వామ్యం ద్వారా క్రింది అంశాల్లో పరస్పర సహకారం అందనుంది:

ఆధునిక, సుస్థిర పట్టణ రవాణా వ్యవస్థల అభివృద్ధి.
సమగ్ర, సుస్థిర రవాణా ప్రణాళికల రూపకల్పన.
ఇంటెలిజెంట్ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్స్ (×ూ) అమలు.
టికెటింగ్ వ్యవస్థల డిజిటలైజేషన్.

2. డిజిటల్ ఆవిష్కరణలు (ఱఅస్త్రఱ్ఱశ్రీ ×అఅశీఙ్‌ఱశీఅ)

ఈ భాగస్వామ్యంలో భాగంగా:

రవాణా రంగంలో డిజిటల్ సాంకేతికతల అభివృద్ధి.
పట్టణ రవాణా నిర్వహణలో కృత్రిమ మేధస్సు (ూ×) వినియోగం.
స్వయంచాలక రవాణా వ్యవస్థలు, అనుబంధ మౌలిక సదుపాయాలపై నైపుణ్యాల పరస్పర మార్పిడి.
ఖతీఒఱఅ ఎతీఱఅంజూశీతీ ఱఞ్ఱ్ూతీశీఐవవ్‌లో భాగస్వామ్యం.

3. పారిశ్రామిక -- సాంకేతిక సహకారం (×అఐబరతీఱశ్రీ ఙ ఎవష్ట్రఅశీశ్రీశీస్త్రఎ జశీశ్రీశ్రీఱఎశీతీఫ్‌ఱశీఅ)

ఇరు పక్షాలు క్రింది రంగాల్లో కలిసి పనిచేయనున్నాయి:

ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్ తయారీ రంగాలు.
ఎనర్జీ స్టోరేజ్ వ్యవస్థల అభివృద్ధి.
వెర్టికల్ ట్రాన్స్‌పోర్ట్ పరిష్కారాలు.
సాంకేతిక పరిజ్ఞాన బదిలీ.
అధికారులు, సాంకేతిక నిపుణుల పరస్పర మార్పిడి.

విశాఖపట్నానికి ఈ ఒప్పందం ప్రాముఖ్యత (ాఱస్త్రఅఱటఱఒఅవ టశీతీ ఎఱఖఱఎష్ట్రఱజూఫ్‌ఋఎ)

ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ సహకార ఒప్పందం కుదిరిందని తెలిపారు. రష్యాలో అమలవుతున్న అత్యాధునిక రవాణా సాంకేతికతలు, ప్రపంచస్థాయి ఉత్తమ విధానాలను విశాఖపట్నానికి అందుబాటులోకి తీసుకురావడమే ఈ ఒప్పందం ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (ఎజు=) ఆంధ్రప్రదేశ్‌లో సమగ్ర ఆర్థికాభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలకు ప్రధాన కేంద్రంగా మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

రాష్ట్ర మున్సిపల్ పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ ప్రధాన కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ, ఈ భాగస్వామ్యం ద్వారా విజ్ఞాన మార్పిడి, ఉత్తమ విధానాల పరస్పర వినిమయం, పట్టణ రవాణా మరియు డిజిటల్ పరివర్తన రంగాల్లో అత్యాధునిక పరిష్కారాలను అందిపుచ్చుకునే అవకాశం లభిస్తుందని, ఇది విశాఖపట్నంలో సుస్థిర పట్టణాభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు.

చివరగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ, ఈ సహకార ఒప్పందం విశాఖపట్నం అభివృద్ధి ప్రయాణంలో ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికిందన్నారు.

"మాస్కో ప్రభుత్వంతో కుదిరిన ఈ భాగస్వామ్యం ద్వారా ప్రపంచస్థాయి సాంకేతికతలు, వినూత్న పరిపాలనా విధానాలు, సుస్థిర పట్టణ రవాణా పరిష్కారాలను విశాఖపట్నంలో అమలు చేయాలన్న జీవీఎంసీ సంకల్పానికి మరింత బలం చేకూరుతుంది. ఈ సహకారం ద్వారా విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్ (ఎజు=) మరింత బలోపేతం కావడంతో పాటు, నగర మౌలిక సదుపాయాల అభివృద్ధి, సాంకేతిక ఆవిష్కరణలు మరియు విశాఖను ప్రపంచస్థాయి పోటీతత్వం కలిగిన స్మార్ట్, సుస్థిర నగరంగా తీర్చిదిద్దాలన్న రాష్ట్ర ప్రభుత్వ లక్ష్య సాధనకు విశేషంగా దోహదపడుతుంది" అని కమిషనర్ తెలిపారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పొ. 12 సెం.మీ. వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి'
93948 55244
షరతులు వర్తిస్తాయి

## దమ్ము ట్రాక్టర్లు రోడ్డుపై తిరిగితే చర్యలు......

**తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ హెచ్చరిక.....**



**నాతవరం,పెన్ పవర్ (ఆగస్టు 3):** నాతవరం--తాండవ ప్రధాన రహదారిపై అభివృద్ధి పనులు కొనసాగుతున్న నేపథ్యంలో దమ్ము ట్రాక్టర్లు రోడ్డుపై సంచరిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ హెచ్చరించారు.ప్రస్తుతం రహదారి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఈ సమయంలో దమ్ము ట్రాక్టర్లు రోడ్డుపై తిరగడం వల్ల కొత్తగా వేస్తున్న రహదారి దెబ్బతింటోందని ఆయన తెలిపారు. ప్రజా ధనంతో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రతి ఒక్కరూ పరిరక్షించే బాధ్యత తీసుకోవాలని సూచించారు.దమ్ము ట్రాక్టర్లు తప్పనిసరిగా రహదారిపై ప్రయాణించాల్సి వస్తే నిబంధనల ప్రకారం బద్దులు ఏర్పాటు చేసుకుని మాత్రమే వెళ్లాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘించి రహదారిపై దమ్ము ట్రాక్టర్లు నడిపితే సంబంధిత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరక సత్యనారాయణ స్పష్టం చేశారు.

## ప్రమాదకరంగా మారిన ఘాట్ రోడ్డు.



**గుమ్మలక్ష్మీపురం ఆగస్టు 3 పెన్ పవర్.**మండలంలోని వంగర ఘాట్ రోడ్డులో రోడ్డు అంచున మట్టి కొట్టుకుపోయి ప్రయాణం ప్రమాదకరంగా మారింది.ఇటీవల కురిసిన వర్షాలకు మట్టి కోరుకుపోవడంతో పిల్లర్లు బయటపడ్డాయి.ఈ మేరకు స్థానికులు ఇచ్చిన సమాచారం మేర సీసీ రోడ్డు పూర్తిగా బీటలుతో కుంగిపోయిందని ఈ మార్గంలో వాహనాలు అదుపుతప్పితే లోయలో పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని కోరుతున్నామన్నారు.

## హక్కుల కోసం రోడ్డు ఎక్కిన గిరిజనులు - భారీ నిరసన





- **జీఓ నెంబర్ 3 పునరుద్ధరణకు, 1/70 చట్టం పటిష్ట అమలుకు భారీ నిరసన**
- **జిల్లా పరిషత్ అతిథి గృహం నుండి తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన ప్రజా సంఘాలు నేతలు**
- **1/70 చట్టం పటిష్టంగా అమలు, జిఓ నెంబర్3 పునరుద్ధరణ చేయాలని డిమాండ్.**
- **ముంచంగిపుట్టు నాలుగు రోడ్ల కూడలి వద్ద భారీ సభలో మాట్లాడిన ప్రజాసంఘాల నాయకులు.**

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 03.**గిరిజన హక్కులు పరిరక్షణకు గిరిజనులు కదం తొక్కారు. హక్కుల సాధనకు రోడ్డెక్కి భారీ నిరసన ప్రదర్శన చేశారు. 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, జిఓ నెంబర్3 పునరుద్ధరణకై మండల ప్రజా సంఘాల నేతల అధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ అదితి గృహం నుండి భారీ ర్యాలీగా వెళ్ళి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘన నివాళు లర్పించారు. అనంతరం అశేష జనవాహిని నడుమ మండల తహసిల్దార్ కార్యాలయం వరకు వెళ్ళి 1/70 చట్టం పటిష్టంగా అమలు చేయాలని, జిఓ నెంబర్3 పునరుద్ధరణ చేయాలని పలు నినాదాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నాలుగు రోడ్ల కూడలి వద్ద జరిగిన బహిరంగ సభలో శ్రీను అధ్యక్షతన సభలో పలువురూ ప్రజా సంఘాలు నేతలు ముఖి రామకృష్ణ, బజ్జంగి బాబురావు, మండి అనిల్ కుమార్, పీ బాలదేవ్, కొర్ర త్రినాథ్, అరబీరు జగబందు, పాంగి శాస్త్రి బాబు, పాంగి పద్మారావు తో పాటు పలువురు మాట్లాడుతూ.. ఆదివాసి గిరిజన చట్టాలు జోలికి ఏ ప్రభుత్వం వచ్చిన ఉపేక్షించేది లేదని, క్ష్త్ర జెండాలు కాదు అ అజెండాలు ముఖ్యమని అన్నారు. ఆదివాసి చట్టాలు హక్కులు నిర్వీర్యం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. ఆదివాసి గిరిజన ప్రాంతంలో సర్వహక్కులు గిరిజనులకే సొంతమని, రాష్ట్రవ్యాప్తంగా ఆదివాసి గిరిజన ప్రాంత భూభాగాన్ని ఆదివాసులకే సర్వహక్కులు పొందే విధంగా భారత రాజ్యాంగంలో పొందు పరచబడి ఉన్నప్పటికీ నేటి ప్రభుత్వాలు గిరిజనేతరులకు వత్తాసు పలుకుతూ ఆదివాసి గిరిజన మనుగడను కాలరాస్తున్నాయని, ఇదీ దుర్మార్గపు చర్యగా విమర్శించారు. గిరిజన ప్రాంతంలో గిరిజనులకే నూరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కల్పించే భారత రాజ్యాంగపు చట్టబద్ధమైన జీవో 3ను రద్దు చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఐటీడీఏల పరిధిలో నియామకాలు చేపడుతున్న ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు గిరిజనులకే నూరు శాతం వర్తించే విధంగా ప్రత్యామ్నాయ జీవో తెస్తానని నాటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రస్తుత ముఖ్యమంత్రి పరిపాలనలో సుమారు రెండేళ్లు గడుస్తున్న ఎటువంటి చలనం లేకుండా వ్యవహరించడం సరికాదన్నారు. ఆదివాసి ప్రజలకు బూటకపు మాటలు చెబుతూ, మోసపూరితమైన దొంగ హామీలు ఇస్తూ ఆదివాసులకు చులకన భావనతో వ్యవహరించడం, కాలయాపన చేసి ఆదివాసులకు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయన్నారు. భారతదేశంలోని ప్రతి పౌరుడు తమ నిరసనను వ్యక్తం చేయడం రాజ్యాంగపు హక్కు కలిగి ఉన్నప్పటికీ నేటి ప్రభుత్వం పోలీస్ బలగాలతో అణచివేయాలని నిరుద్యోగులకు నిర్బంధాలు యువతకు బెదిరింపులు, విద్యార్థులకు అడ్డుకోవడం సరికాదని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో 3ను కోల్పోయి గత డీఎస్సీలో వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు కోల్పోవడంతో నిరుద్యోగ యువత ప్రభుత్వం పట్ల ఆగ్రహంతో ఉన్నారని జరగబోయే ఉద్యమాలకు ప్రభుత్వమే బాధ్యత వహిస్తుందని తెలిపారు. గిరిజన ప్రాంతంలో గిరిజ ఆదివాసుల ప్రాణ వాయువు లాంటి 1/70చట్టం పటిష్టంగా అమలు, జిఓ నెంబర్3 పునరుద్ధరణ చేసే వరకు ఆందోళనలను, ర్యాలీలు ధర్నాలు చేస్తూనే ఉంటామని ప్రజాసంఘాల నేతలు పేర్కొన్నారు. జీవో నెంబర్ 3 ప్రత్యామ్నాయంగా మరో జీవో రాష్ట్ర కూటమి ప్రభుత్వం తీసుకొని రావాలని ప్రసంగంలో నేతలు డిమాండ్ చేశారు. గిరిజనుల చట్టాల అమలుకు కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని, తక్షణమే జివో నెంబర్ 3 కు ప్రత్యామ్నాయ జీవో నైనా జారీ చేసి గిరిజనులకు 100 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. అదేవిధంగా 7వ తేదీన పాడేరు జిల్లా కేంద్రంలో నిర్వహించే నిరసన ర్యాలీకు ఆదివాసి ప్రజానీకం, ప్రజా సంఘాలు నేతలు నిరుద్యోగ యువత, విద్యార్థిని విద్యార్థులు వివిధ ప్రజా సంఘాల నాయకులు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు.అలాగే ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ లక్ష్మణరావు ఎస్ ఐ పి నాని ఆధ్వర్యంలో పోలీసులు గట్టి భద్రత ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలు నాయకులు ధర్మాన పడల్, నరసయ్య, నర్సింగరావు నీలకంఠం దేవ కార్తీక్ లతో పాటు పిసా కమిటీ సభ్యులు మహిళ సంఘాలు నేతలు ఈశ్వరి, విజయ, వివిధ రంగాల కార్మికులు, పీసా ఉపాధ్యక్ష కార్యదర్శులు, గిరిజన యువత, ఆదివాసి గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి పంట బీమా యోజనలో రైతులు నమోదు చేసుకోవాలి....

- **ఖరీఫ్--2026 పంట బీమా గడువు ఆగస్టు 15 వరకు...**
- **మండల వ్యవసాయ అధికారి జి.సుగుణ...**



**నాతవరం, పెన్ పవర్ (ఆగస్టు 3):** ఖరీఫ్--2026 సీజన్‌కు సంబంధించి ప్రధానమంత్రి పంట బీమా యోజన (ూవీఖీదీ)లో రైతులు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జి సుగుణ సూచించారు.సోమవారం మండల కేంద్రమైన నాతవరంలో ఆమే మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు కలిగే నష్టాల నుంచి రైతులకు ఆర్థిక భద్రత కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.ఖరీఫ్ 2026లో వరి (ఖరీఫ్ పంట) సాగు చేసే రైతులకు ఎకరాకు రూ.42,492 వరకు బీమా రక్షణ లభించనుండగా, రైతు చెల్లించాల్సిన ప్రీమియం కేవలం ఎకరాకు రూ.84 మాత్రమే అని పేర్కొన్నారు.పంట బీమా పథకంలో నమోదు చేసుకున్న రైతులకు ప్రకృతి వైపరీత్యాలు,అధిక వర్షాలు, గాలివానలు తదితర కారణాల వల్ల పంట నష్టం సంభవించినప్పుడు బీమా పరిహారం అందుతుందని ఆమే వివరించారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని 2026 ఆగస్టు 15లోపు పంట బీమా నమోదు పూర్తి చేసుకోవాలని, చివరి తేదీ వరకు వేచి ఉండకుండా సమీప రైతు సేవా కేంద్రం, గ్రామ/వార్డు సచివాలయం లేదా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, మండల టిడిపి మహిళా అధ్యక్షురాలు ఇనప సప్పుల సత్యవతి,టిడిపి మాజీ మండల యూత్ అధ్యక్షులు శెట్టి లోవ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక(ూ+=ూ) కార్యక్రమానికి 125 ఫిర్యాదులు




**పెన్ పవర్ (ఆగస్టు 3):**ప్రతీ సోమవారం నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక(ూ+=ూ)కు ఈ రోజు 125 ఫిర్యాదులు రావడం జరిగినది


ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక(ూ+=ూ) కార్యక్రమంలో నగర పోలీసు కమిషనర్ ణతీ.శంఖబ్రత భాగ్చి, ఐ.పీ.ఎస్., గారు ప్రత్యక్షముగా నగర పోలీసు సమావేశమందిరం నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు.

ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ూ+=ూ) కార్యక్రమానికి 125 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్ గారికి అందజేసినారు. సిపి గారు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక (ూ+=ూ) కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# పేరు తెచ్చే ప్రాజెక్టులన్నీ మావే అంటూ క్రెడిట్ చోరీ

## జగన్ పై గంటా ఫైర్



**బ్యూరో రిపోర్ట్ పెన్ పవర్ విశాఖపట్నం, ఆగస్టు 3:** ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చే ఏ కార్యక్రమాన్నైనా తమదిగా చెప్పుకునే కొత్త సంప్రదాయానికి వైసీపీ తెర తీసిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మండిపడ్డారు. ఎంవీపీ కాలనీ క్యాంప్ ఆఫీస్ లో సోమవారం మీడియాతో మాట్లాడుతూ గూగుల్, మిట్టల్ స్టీల్ ప్లాంట్, కడప స్టీల్ ప్లాంట్, భోగాపురం ఎయిర్ పోర్టు.. ఏ ప్రాజెక్టు తెచ్చినా దానికి కర్త, కర్మ, క్రియా తానేనని ప్రచారం చేసుకోవడం జగన్మోహన్ రెడ్డి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని తెలిపారు. విశాఖ పెట్టుబడిదారుల సదస్సు మొదలు ప్రస్తుత భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవం వరకు ప్రజల దృష్టి మళ్లించే కుట్ర చేస్తున్నారన్నారు. ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి 48 గంటల ముందు శ్రీకాకుళం జైల్లో మాజీ మంత్రి సీదరి అప్పలరాజు ములాఖాత్ కు రావడం అందులో భాగమేనని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే విశాఖ నుంచి బలప్రదర్శనగా రోడ్ షో చేసుకుంటూ సమయం మించిపోయాక శ్రీకాకుళం చేరారని చెప్పారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో 2015లో విజయనగరం ఇంచార్జ్ మంత్రిగా తాను భోగాపురం ఎయిర్ పోర్టు కోసం 2 వేల ఎకరాల భూ సమీకరణ చేశానన్నారు. జగన్మోహన్ రెడ్డి డైరక్షన్ లో అప్పటి వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, ఆ పార్టీకి చెందిన రాయివలస సర్పంచ్ ఉప్పాడ శివారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రెడ్డి కంచేరు మాజీ సర్పంచ్ శీరపు గురునాథరెడ్డి, సీఈసీ సభ్యుడు కాకర్లపూడి శ్రీను రాజు, వైసీపీ ఎమ్మెల్యే వియ్యపురాలు దాట్ల శ్రీదేవి తదితరులు కేసులు వేసి భూసేకరణకు ఆటంకాలు సృష్టించారని పేర్కొన్నారు.

**టీడీపీ హయాంలోనే ఎయిర్ పోర్టుకు శ్రీకారం**

2014 లో ఎయిర్ పోర్టు ప్రతిపాదన తెరపైకి వచ్చిందని, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్టు కార్పొరేషన్ లిమిటెడ్ పేరుతో స్పెషల్ పర్పస్ వెహికల్ ఏర్పాటైందని గంటా చెప్పారు. 2017 మార్చి, ఏప్రిల్ లలో రక్షణ శాఖ నుంచి డిఫెన్స్ సహా పర్యావరణ, అటవీ శాఖల అనుమతులు వచ్చాయని, 2019 ఫిబ్రవరి లో జరిగిన ప్రీ బిడ్డింగ్ లో జీఎంఆర్ ఆ కాంట్రాక్టు దక్కించుకుందని వివరించారు. ప్రతిపక్ష నేతగా "ఎర్ర బస్సు రాని ప్రాంతానికి ఎయిర్ బస్సు కావాలా!", "విశాఖ ఎయిర్ పోర్టు ఈగలు తోలుకుంటే భోగాపురం ఎయిర్ పోర్టు అవసరమా!", "కోర్టులో కేసులు వేసైనా భూములు వెనక్కి రప్పిస్తా".. అంటూ మాట్లాడిన జగన్మోహన్ రెడ్డి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించే సమయానికి అంతా తన గొప్పేనని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. చిత్తశుద్ధితో వ్యవహరించి ఉంటే జగన్ అధికారంలో ఉండగానే భోగాపురం ఎయిర్ పోర్టు నిర్మాణం పూర్తయ్యేదని తెలిపారు. 2024 లో అధికారంలోకి వచ్చాక రెండేళ్ల గడువు నిర్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ఎయిర్ పోర్టు ప్రజలకు అందుబాటులోకి తెచ్చారన్నారు. రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గం భీమిలి.. అభివృద్ధిలోనూ శరవేగంతో పరుగులు తీస్తోందని, రాబోయే 4-5 సంవత్సరాల్లో ఈ ప్రాంతం ఎవరు ఊహించని విధంగా మారిపోతుందని చెప్పారు.

**విశాఖ బ్రాండ్ ఇమేజ్ దెబ్బ తీసేవారి పట్ల కఠినంగా ఉండాలని సీఎం ను కోరా**

విశాఖ బ్రాండ్ ఇమేజ్ ను దెబ్బ తీసే వారి విషయంలో కఠినంగా వ్యవహరించాలని సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ను స్వయంగా కలిసి కోరినట్టు గంటా తెలిపారు. భీమిలి నియోజకవర్గంలో భూములపై కొన్ని పత్రికల పతాక శీర్షికల్లో ప్రచురించిన వాస్తవ సుదూర కథనాలపై విచారణ జరిపించి, వెనుక ఏ స్థాయి వ్యక్తులున్నా చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు కూడా లేఖ రాసినట్టు ఆయన చెప్పారు. చదివిన వారు అనుమానించేలా మాజీ మంత్రి అని కథనాల్లో రాయడం బట్ట కాల్చి మొహం వేసిన చందాన ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధారాలు ఉంటే పేరు రాయవచ్చని, లేదా వివరణ తీసుకోవచ్చని.. కానీ అవేమీ చేయకుండా సచ్చీలంగా ఉన్న తనపై పాఠకులు కన్ ఫ్యూజ్ అయ్యేలా కథనాలివ్వడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు.

# పెందుర్తి జోన్ ప్రజా ఫిర్యాదుల వేదికకు 11 ఫిర్యాదులు

**సత్వర పరిష్కారానికి జోనల్ కమిషనర్ శంకర్రావు ఆదేశాలు**



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 3 :** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, పెందుర్తి జోన్ పరిధి, వేపగుంట జోనల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ప్రజల నుంచి మంచి స్పందనను పొందింది. ఈ వేదికకు వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మొత్తం 11 ఫిర్యాదులు ఈ సందర్భంగా నమోదు అయ్యాయి. ఈ ప్రజా ఫిర్యాదుల వేదికను ప్రజలకు మరింత చేరువగా పాలన అందించాలనే ఉద్దేశంతో నిర్వహించామని అధికారులు తెలిపారు. ప్రధానంగా టౌన్ ప్లానింగ్ 4, ఇంజనీరింగ్ కి 4, యు జి ఓ 2, రెవెన్యూకి 1 ఫిర్యాదులు అందజేశారు. ఫిర్యాదులను స్వయంగా స్వీకరించిన జోనల్ కమిషనర్ శంకర్రావు సంబంధిత శాఖల అధికారులతో ప్రతి ఫిర్యాదును వివరంగా సమీక్షించారు. ప్రజలు చేసిన ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా, నిర్ణీత గడువు లోపల పరిష్కరించాల్సిందేనని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదు పురోగతిపై నివేదిక సమర్పించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా శంకర్రావు మాట్లాడుతూ "ప్రజా సమస్యల పరిష్కారంలో వేగం, పారదర్శకత చాలా కీలకం. ప్రజలు నమ్మకంతో తమ సమస్యలను మాకు చెబుతున్నారు.

# బాధితుడి ఇంటికే వెళ్లి రూ.2.17 లక్షల చెక్కు అందజేత




- ఆపదలో ఉన్న పేదలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది
- ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఆగస్టు 3 :** ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక భరోసా కల్పించడంలో కూటమి ప్రభుత్వం ముందుంటుందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గం 62వ వార్డు దుర్గానగర్‌కు చెందిన పుచ్చకాయల నాగరాజు వైద్య చికిత్స కోసం చేసిన దరఖాస్తుకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2,17,142/- ఆర్థిక సహాయం మంజూరైంది. ఈ మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును ప్రభుత్వ విప్ గణబాబు స్వయంగా లబ్ధిదారుడి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనారోగ్యంతో వైద్య చికిత్స పొందుతున్న నాగరాజు కుటుంబానికి వైద్య ఖర్చులు ఆర్థిక భారంగా మారిన నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఈ సహాయం అందింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అత్యవసర వైద్య పరిస్థితుల్లో అండగా నిలుస్తోందని గణబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ.. అనారోగ్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలు ఆర్థిక కారణాలతో వైద్యాన్ని నిర్లక్ష్యం చేయాల్సిన పరిస్థితి రాకుండా ప్రభుత్వం సహాయం అందిస్తోందన్నారు. ఆపదలో ఉన్న ప్రతి పేద కుటుంబానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. తమ కుటుంబం కష్టకాలంలో ఉన్న సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా త్వరితగతిన ఆర్థిక సహాయం మంజూరు కావడం పట్ల నాగరాజు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు. వైద్య చికిత్సకు రూ.2.17 లక్షల సహాయం అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, తమ ఇంటికి స్వయంగా వచ్చి సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, అవసరమైన సందర్భాల్లో ప్రభుత్వ పథకాల ద్వారా వారికి సహాయం అందించేందుకు కృషి చేస్తామని గణబాబు తెలిపారు.

# పెదవలస పీజీఆర్ఎస్‌కు 26 వినతులు

**గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు 3:**మండలంలోని పెదవలస పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)కు ప్రజల నుంచి 26 వినతులు అందినట్లు ఎంపీడీవో బీహెచ్‌వీ రమణబాబు తెలిపారు.గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. మెటల్ రోడ్ల నిర్మాణం, నూతన రహదారుల ఏర్పాటు, బొంతువాస వద్ద బ్రిడ్జి కమ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. విద్యుత్ స్తంభాల ఏర్పాటు, గృహ నిర్మాణాలకు సంబంధించిన నిధుల విడుదల, అంగన్‌వాడీ కేంద్రాల భవనాల మరమ్మతులు, నూతన భవనాల నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ప్రయాణికుల సౌకర్యార్థం అవసరమైన ప్రాంతాల్లో బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా గ్రామకంఠం భూముల ఆక్రమణలపై పలువురు ఫిర్యాదులు చేశారు. ఆక్రమణలను తొలగించి ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాలని కోరారు.పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన 26 వినతులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో




రమణబాబు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు నిర్లక్ష్యం వహించకుండా సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హెచ్.అన్నాజీరావు, వైస్ ఎంపీపీ సప్పగెడ్డ ఆనంద్, గృహ నిర్మాణ శాఖ ఏఈ పసుపులేటి లక్ష్మీవిమల, డిప్యూటీ ఎంపీడీవో రవికాంత్, జగదీష్, ట్రైబల్ వెల్ఫేర్ ఏఈ కిషోర్, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ ఏఈ ఏ.సూరిబాబు, పీఐయూ ఇంజినీరింగ్ ఏఈ కొయ్యం బాలరాజు, పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ, కూటమి నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రచార ఆర్భాటాల కోసం కాదు-గిరిజన విద్యార్థుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.ఏఐఎస్ఎఫ్

**పార్వతీపురం,ఆగస్టు 3 పెన్ పవర్.**గిరిజన విద్యార్థుల సంక్షేమాన్ని పక్కనబెట్టి ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం దురదృష్టకరమని,గిన్నిస్ బుక్ రికార్డులు లేదా ప్రచార ఆర్భాటాల కోసం గిరిజన విద్యార్థులను వినియోగించడం తగదని ఏఐఎస్ఎఫ్ పార్వతీపురం మన్యం జిల్లా కార్యదర్శి బి.రవి కుమార్ అన్నారు.సోమవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ,గత సంవత్సరం"యోగాంధ్ర" కార్యక్రమం పేరుతో సుమారు 45 వేల మంది గిరిజన విద్యార్థులను,ఈ ఏడాది భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవం సందర్భంగా సుమారు 13 వేల మంది గిరిజన విద్యార్థులతో దింసా నృత్యం నిర్వహించడం ప్రభుత్వ ప్రచార ఆర్భాటాలకు గిరిజన విద్యార్థులను ఉపయోగించడమేనని విమర్శించారు.ప్రచార కార్యక్రమాల కంటే గిరిజన విద్యార్థుల విద్య,ఆరోగ్యం,భద్రత,సంక్షేమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాల్లో కనీస మౌలిక వసతులు కూడా లేకపోవడం ఆందోళనకరమని పేర్కొన్నారు.పాముకాట్లు,విషజ్వరాలతోవిద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నప్పటికీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదన్నారు.అనేక ఆశ్రమ పాఠశాలల్లో తాగునీరు,ఫ్యాన్లు,వైద్య సదుపాయాలు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.గిరిజన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో లేక విశాఖపట్నం,విజయనగరం,శ్రీకాకుళం వంటి ప్రాంతాలకు వెళ్లి చికిత్స పొందాల్సిన పరిస్థితి నెలకొనడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థి,ప్రజా సంఘాల ప్రతినిధుల ప్రవేశాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమస్యలను తెలుసుకునే ప్రజాస్వామ్య హక్కును కాలరాసే ఇటువంటి నిర్ణయాలు సమంజసం కాదన్నారు.గిరిజన విద్యార్థుల ఉన్నత విద్యాభివృద్ధికి కీలకమైన కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు అంశంపై గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి స్పందించకపోవడం పట్ల ప్రశ్నలు తలెత్తుతున్నాయని అన్నారు.గిరిజనుల విద్యా హక్కులు,అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర




ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాల్సిన బాధ్యతను మంత్రి నిర్వర్తించాలని కోరారు.ప్రచార కార్యక్రమాలకు వెచ్చించే నిధులను ఆశ్రమ పాఠశాలల అభివృద్ధి, వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పన,వైద్య సేవల మెరుగుదల,గిరిజన విద్యార్థుల సంక్షేమానికి మళ్లించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి గిరిజన విద్యార్థుల సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# వేపగుంటలో రిలే నిరాహార దీక్షకు ఏర్పాట్లు

- పరిశీలించిన వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు అదీప్‌రాజ్
- పెందుర్తి నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పిలుపు



**పెందుర్తి, పెన్ పవర్, ఆగస్టు 3 :** వేపగుంటలో ఈ నెల 6వ తేదీ గురువారం నిర్వహించనున్న రిలే నిరాహార దీక్షకు సంబంధించిన ఏర్పాట్లను పెందుర్తి మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడు, సమన్వయకర్త అన్నంరెడ్డి అదీప్‌రాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా దీక్షా కార్యక్రమం నిర్వహించే ప్రాంతాన్ని సందర్శించిన ఆయన, నాయకులు, కార్యకర్తలతో ఏర్పాట్లపై చర్చించారు. దీక్షకు హాజరయ్యే పార్టీ శ్రేణులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. అనంతరం అదీప్‌రాజ్ మాట్లాడుతూ, పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ రిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. పెందుర్తి నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై దీక్షకు మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. రిలే నిరాహార దీక్షకు సంబంధించిన ఏర్పాట్లను పార్టీ నాయకులు ఇప్పటికే ముమ్మరం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, యువజన విభాగం ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవయవదానంతో మరణించినా జీవించవచ్చు

- ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలి
- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గణబాబు






**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, ఆగస్టు 3 :** సమాజంలో అవయవదానం, శరీరదానంపై ఉన్న అపోహలను తొలగించి, మరణానంతరం తోటివారికి పునర్జన్మ ప్రసాదించేలా ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పిలుపునిచ్చారు. అవయవదానం ద్వారా మరణించిన తర్వాత కూడా పలువురి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని ఆయన పేర్కొన్నారు. జాతీయ అవయవదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని అఖిల భారత శరీర అవయవదాతల సంఘం, సావిత్రిబాయి పూలే ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం విశాఖ పౌర గ్రంథాలయంలో ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ రూపొందించిన 'స్పెక్ట్ వాయిస్' (జనవరి--జూన్ 2026) సమాచార బులెటిన్ పుస్తకాన్ని ప్రభుత్వ విప్ గణబాబు ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా గణబాబు మాట్లాడుతూ గతంలో అవయవదానంపై సమాజంలో సరైన అవగాహన లేకపోవడంతో అనేక సెంటిమెంట్లు, అపోహలు ఉండేవని గుర్తుచేశారు. అయితే ప్రస్తుతం పరిస్థితుల్లో మార్పు వస్తోందని, అవయవదానంపై ప్రజల్లో అవగాహన పెరుగుతోందని అన్నారు. సావిత్రిబాయి పూలే ట్రస్ట్ చిన్నస్థాయిలో ప్రారంభించిన సామాజిక కార్యక్రమం నేడు మహోద్యమంగా రూపుదిద్దుకోవడం అభినందనీయమన్నారు. అవయవదానంపై అవగాహన కార్యక్రమాలను పక్షోత్సవాల స్థాయిలో నిర్వహించడం ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడం సంతోషకరమని పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి అనంతరం ప్రజల ఆలోచనా విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని గణబాబు అన్నారు. కేవలం స్వార్థ ప్రయోజనాలకే పరిమితం కాకుండా సమాజం కోసం, తోటివారి ప్రాణాలను కాపాడేందుకు ఆలోచించే ధోరణి పెరిగిందని తెలిపారు. ఈ సానుకూల మార్పును మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం బెడ్‌రిడెన్ (పక్షవాతం), డయాలసిస్, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.15 వేల వరకు అందిస్తున్న పింఛన్లను తాను స్వయంగా పంపిణీ చేసే సందర్భాల్లో, అత్యధికంగా అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్న బాధితులను చూస్తున్నానని గణబాబు ఆవేదన వ్యక్తం చేశారు. అవయవ మార్పిడి అవసరమైన బాధితులకు సకాలంలో అవయవాలు అందితే వారి జీవితాల్లో కొత్త ఆశలు చిగురిస్తాయని అన్నారు. ఈ సమస్యకు ప్రభుత్వాలు మాత్రమే పరిష్కారం చూపలేవని, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, వైద్యులు, పోలీసు యంత్రాంగం, ప్రజలు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. 'మరణించినా జీవిద్దాం' అనే ఎస్పీఈసిటీ సంస్థ నినాదం ప్రజల్లోకి బలంగా వెళ్లడం అభినందనీయమని గణబాబు కొనియాడారు. ఒక వ్యక్తి మరణించిన తర్వాత అతని అవయవాలు మరొకరి జీవితాన్ని నిలబెట్టగలిగితే అంతకంటే గొప్ప మానవతా సేవ మరొకటి ఉండదన్నారు.

అవయవదానంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు వైద్యులు, పోలీసు అధికారులు, ఆర్మీ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ఎస్పీఈసిటీ సంస్థ సమాజానికి మంచి సందేశాన్ని అందించిందని గణబాబు అన్నారు. ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన సంస్థ చైర్‌పర్సన్ గారపాటి సీతామహాలక్ష్మిను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో అవయవదానం, శరీరదానంపై అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. అవయవదానం అనేది కేవలం ఒక వ్యక్తికి చేసే సహాయం కాదని, ఒక కుటుంబానికి కొత్త ఆశను, ఒక సమాజానికి మానవతా విలువలను అందించే గొప్ప సేవ అని వక్తలు పేర్కొన్నారు. ప్రజలు అపోహలను వీడి అవయవదానంపై అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖపట్నం పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ హాజరయ్యారు. గౌరవ అతిథులుగా ఐ.టి.జి. భద్రయ్య, డా. వాయలపల్లి మన్మధరావు, రాంకుమార్, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు. సంస్థ సభ్యులు, వైద్యులు, విద్యార్థులు, అవయవదానంపై ఆసక్తి ఉన్న పలువురు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com